Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

సంపుటి : 4
సంచిక : 84

గురువారం
సెప్టెంబర్,7,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## ఆకాశాన్నంటుతున్న చక్కెర ధరలు..

### నిల్వలపై పరిమితులు విధించే యోచనలో కేంద్రం..!

ముంబై,: దేశంలో చక్కెర ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత 15 రోజుల వ్యవధిలో చక్కెర ధరలు 3 శాతానికి పైగా పెరిగాయి. దీంతో పంచదార ధరలు ఆరేండ్ల గరిష్టానికి చేరాయి. ఈ పరిణామం దేశంలో ఇప్పటికే ఉన్న ఆహార ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. మంగళవారం మెట్రిక్ టన్ను చక్కెర ధర రూ.37,760గా ఉన్నదని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. అది 2017, అక్టోబర్ నెల నుంచి ధరల్లో గరిష్ఠమని తెలిపాయి. చక్కెర నిల్వలు పడిపోతున్న క్రమంలో రాబోవు పండుగ సీజన్‌లో ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉన్నదని ముంబైకు చెందిన వ్యాపారి ఒకరు అంచనా వేశారు. దేశంలో చెరకు పండించే మహారాష్ట్ర, కర్ణాటకలోని ప్రధాన ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో.. వచ్చే సీజన్‌లో పంట దిగుబడి తగ్గవచ్చుననే ఆందోళనలు నెలకొన్నాయి. దీంతో చక్కెరను తక్కువ ధరకు విక్రయించేందుకు మిల్లులు ఆసక్తి చూపడం లేదని బాంబే షుగర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ జైన్ పేర్కొన్నారు.



## ఒకసారి రాజ్యాంగం చదవండి..

### ఇండియా పేరు మార్పుపై జై శంకర్ కీలక వ్యాఖ్యలు

డిల్లీ: ఇండియా పేరును భారత్‌గా మారుస్తారన్న ప్రచారం.. ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమైంది. పేరు మార్పుపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోయినా, జీ20 సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన విందు ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ఉండటంతో ఈ అంశం కాస్తా తెరపైకి వచ్చింది. దీనిపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. తాజాగా 'ఇండి యా' పేరు మార్పుపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జై శంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంలో 'ఇండియా'తో పాటు 'భారత్' అని కూడా ఉందని అన్నారు. 'ఇండియా అంటే భారత్.



### ప్రగతి భవన్ లో జమిలి ఎన్నికలు వస్తే గట్టెక్కేందుకు కసరత్తు
### మహారాష్ట్రలో కూడా పోటీ చేసే ఆలోచనలో బీ ఆర్ ఎస్ పార్టీ
### అసెంబ్లీ ఎన్నికల్లో పరిస్థితులను బట్టి బీ ఫామ్‌లు మార్చే అవకాశం

## జమిలి, అసెంబ్లీ ఎన్నికలు.. కేసీఆర్ మదిలో రెండు వ్యూహాలు!

హైదరాబాద్, :పార్లమెంట్ స్పెషల్ సెషన్ ఎందుకోసం నిర్వహిస్తున్నారనే విషయంపై ఎవరికీ ఇప్పటి వరకు క్లారిటీ రాలేదు. కానీ జమిలి ఎన్నికలపై నిర్ణయం తీసుకోవడం కోసమేననే ప్రచారం దేశవ్యాప్తంగా జరుగుతున్నది. ఈ నేపథ్యంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సీఎం కేసీఆర్ వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే కొద్ది రోజులుగా ఆయన ప్రగతిభవన్‌లోనే ఉంటూ ప్రణాళికలు రూపొందిస్తున్నారని సమాచారం. వారం రోజులుగా ప్రగతి భవన్ లో జమిలి ఎన్నికలు వస్తే ఎదుర్కొనే పద్దతు లపై కసరత్తు చేస్తున్నారని సమాచారం...అసెంబ్లీ ఎన్నికలతో పాటే లోకసభ ఎన్నికలు జరిగితే ఏవిధంగా ఎదుర్కోవాలి? కేవలం అసెంబ్లీ ఎన్నికలు మాత్రమే జరిగితే ఎలా ఫేస్ చేయాలి? అనే విషయాలపై సీఎం కేసీఆర్ వారం రోజులుగా సీరియస్‌గా కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది.



నిండుకుండలా..

## శ్రీరాంసాగర్

### 21 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

నిజామాబాద్, : రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టులకు వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. వరద భారీగా కొనసాగుతుండటంతో.. ప్రాజెక్టు 21 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఇన్‌ఎలో, ఔట్ ఎలో 89,094 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు ప్రస్తుత, పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులుగా ఉంది. ప్రస్తుత, పూర్తి స్థాయి నీటినిల్వ 90 టీఎంసీలుగా ఉందని అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో మరో ఐదు రోజులపాటు వర్షాలు పడతాయని, ముఖ్యంగా గురువారం పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ప్రకటించింది.

హైదరాబాద్, : దేశంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. బిజెపి ముక్త భారత్ కోసం గట్టిగా నినాదం ఇచ్చిన కెసిఆర్ ఇప్పుడు సైలెంట్ అయ్యారు. ఆ నినాదాన్ని ఇండియా నేతలు అందుకున్నారు. అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్, రైతురాజ్యం అంటూ కెసిఆర్ తన నినాదాన్ని మొదలు పెట్టినా అది తెలంగాణ దాటి వెళ్లలేకపోయింది. తెలంగానలో అమలవుతున్న ఉచితవిద్యుత్ పథకాన్ని దేశమంతా విస్తరిస్తామని కూడా ప్రకటించారు. అయినా ఎక్కడా స్పందన రాలేదు. తెలంగాణలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కెసిఆర్ ముందుగా ఇంటి సమస్యలపై దృష్టి సారించాల్సి ఉంది. బీహార్‌లో నితీశ్ కుమార్ కూడా బిజెపితో తెగదెంపులు చేసుకున్నాక ఇండియాతో జట్టుకట్టారు. ఆయన కూడా గట్టిగానే బిజెపి ముక్త భారత్ అన్న గళం వినిపిస్తున్నారు. ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్, బెంగాల్లో మమతా బెనర్జీ, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ వంటి నేతలు బిజెపి వ్యతిరేక నినాదాలను గట్టిగా వినిపిస్తున్నారు. వీరంతా ఒక్కతాటిపైకి వచ్చి ఇండియా కూటమిగా ఏర్పడి మోడీ ముక్త భారత్ అన్న నినాదంతో ముందుకు సాగుతున్నారు. దేశ రాజకీయాలను దశాబ్దాల పాటు శాసించిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు చుక్కాని లేని నావలా తయారైంది. దేశంలో జరుగుతున్న పరిణామాలను అది పెద్దగా పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ఇంటి సమస్యలతోనే ఆ పార్టీ సతమతమవుతోంది. నాయకత్వ సమస్య ప్రధానంగా పార్టీని వేదిస్తోంది.

## రాహుల్‌ను ప్రధాని చేయడమే సోనియా లక్ష్యం

### ఇండియా కూటమి నేతలు ఇందుకు అంగీకరిస్తారా
### రాజకీయ సమీకరణలో కాంగ్రెస్ ప్రేక్షకపాత్ర !





## పార్లమెంట్ ఎజెండా ఏమిటో చెప్పండి

### మేము ప్రజా సమస్యలపై చర్చించాలనుకున్నాం
### మాకు ఆయా సమస్యలపై చర్చకు అవకాశం కావాలి
### ప్రత్యేక సమావేశాలపై మోడీకి సోనియా లేఖ

న్యూఢిల్లీ,: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల అజెండా ఏంటో స్పష్టంగా చెప్పాలని కోరుతూ కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. అజెండా ఏమిటో చెప్పకుండా సమావేశాలు నిర్వహించడంపై ఆమె ప్రశ్నించారు. తాము అనేక ప్రజా సమస్యలపై చర్చించాలని అనుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 18 నుంచి 22 వరకూ కొత్త పార్లమెంట్ భవనంలో ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఏ చర్చలు జరుగుతాయో చెప్పాలని ప్రధానికి రాసిన లేఖలో సోనియా కోరారు.

## రాబోయే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ల కథ కంచికే

### కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



శామీర్‌పేట : బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి పబ్బం గడుపుకోవడానికి చూస్తున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీల పరిస్థితి కథ కంచికేనని జోస్యం చెప్పారు. శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట , బొమ్మరాశిపేట గ్రామాల్లో అర్హులకు ఇంటి స్థలాల పట్టాల ను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పని చెల్లని రూపాయిలెక్క మారనుందని విమర్శించారు. రాష్ట్రంలోని పేదలను ఆదుకోవడంతో పాటు వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయమని అన్నారు. అర్హతలను బట్టి ప్లాట్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు , సంక్షేమ ఫథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాల పట్టాలు పొందిన వారికి గృహలక్ష్మి క్రింద రూ.3 లక్షలు అందజేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాతనే ఆసరా పింఛన్ ప్రతి ఒక్కరికి అందుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి , నిరంతర విద్యుత్, దళితబంధు, గృహలక్ష్మి వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎప్పటికప్పుడు అందజేస్తున్నామని వెల్లడించారు.

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేకనే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్ ఇవ్వడంతో పాటు దివ్యాంగులకు మరో రూ. వెయ్యి పెంచిందని గుర్తు చేశారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటు అడిగే అర్హత లేదన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్న బీఆర్‌ఎస్‌కే ఓటు అడిగే హక్కు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లూభాయిబాబు, వైస్ ఎంపీపీ సుజాత, రైతుబంధు మండల అధ్యక్షుడు కంటం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుదర్శన్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.




## నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

### రైతు సంక్షేమమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యం
### రైతులకు చెక్కులు పంపిణీలో మంత్రిఎర్రబెల్లి

వరంగల్, : పంట నష్టపోయిన రైతులు ఎవరు అధైర్య పడొద్దని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అన్ని విధాల అండగా ఉంటుందని భరోసానిచ్చారు. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతుబీమా, రైతు వేదికలు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. సంగెం మండలంలోని గుంటూరుపల్లె, కాపులకనపర్తి గ్రామాల్లో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. కాంగ్రెస్, బీజేపీ వల్లే దేశం, రాష్ట్రం అధోగతి పాలైందని, ఆ పార్టీలకు అధికార యావే తప్ప ప్రజలు, వారి అభివృద్ధి, సంక్షేమం గురించి ఏనాడూ పట్టించుకోలేదని ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. కేసీఆర్ సీఎం అయ్యాకే తెలంగాణ సస్యశ్యామలమైందని, సమైక్య రాష్ట్రంలో కాలువలు తవ్వి వదిలేస్తే ప్రాజెక్టులు పూర్తి చేసి, తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. రైతాంగానికి ఎదురు పెట్టుబడులు ఇస్తున్నారని, రైతు చనిపోతే వారం రోజుల్లోనే రైతు బీమా అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్యతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ రాష్ట్రం ఆయిల్ పామ్ సాగులో దేశంలో రెండో స్థానంలో ఉందని చెప్పారు.

## ప్రజానాడి



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**కోరుట్ల సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు పోలీస్ శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైం ఎస్సై ఆరిఫోద్దీన్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రాష్ట్రంలో ఉన్నారని ఏదైనా కొత్త నెంబర్ గా అనుమానం వస్తే వాటిని వదిలి పెట్టాలని సైబర్ నేరగాళ్లు ఇంటర్ నెట్, ఫేస్బుక్ మరియు వాట్సప్ హైక్ చేసే అవకాశం ఉన్నందున ఏవైనా మెసేజ్ లు వస్తే వాటిని తీసివేయకుండా పోలీసులకు, బ్యాంకు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే నెంబర్ కు డయల్ చేసి తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్, ఎన్ఎస్ఎస్ పిఓ గంగా ప్రసాద్, శ్రీనివాస నటరాజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ శాంతి హై స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కోరుట్ల పట్టణంలోని గడి బురుజు వద్ద గల విశ్వ శాంతి హై స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కృష్ణుని విగ్రహానికి అభిషేకాదులు నిర్వహించి విగ్రహాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ మాట్లాడుతూ శ్రీ కృష్ణుని జన్మదినం కృష్ణాష్టమి గా జరుపుకుంటున్నామని మహా విష్ణు అవతారాలలో ఒకటి కృష్ణావతారమణి అన్నారు. కృష్ణుడు చిన్న తనంలో చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేస్తూ విద్యార్థులు నృత్య రూపంలో చూపించారు విద్యార్థులు కృష్ణ, గోపికా వేశ ధారులై ఉట్టి కొట్టారు. ప్రిన్సిపాల్ చీటీ సత్యం రావు మాట్లాడుతూ కృష్ణుడు చేసిన చిలిపి చేష్టలే కాకుండా ధర్మాన్ని కాపాడడం కోసం దుష్ట శిక్షణ కూడా చేశాడని దానిలోని మంచిని గ్రహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మౌలాలి ఆండాళ్ నగర్ కాలనీ వాసులు ఇక్కట్లు

**మౌలాలి సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
మౌలాలి డివిజన్ ఆండాళ్ నగర్ కాలని లోనిసాయి గార్డెన్... లో రొడ్డు, డ్రైనేజీ నిర్మాణం కు ప్రజాప్రతినిధులు, అధికారులు పూజలు చేసి.. నెలరోజులో పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. కానీ 5 నెలల గడిచినా, ఎలాంటి నిర్మాణం లేదు. వర్షం, డ్రైనేజి మురుగు నీరుతో కాలని మొత్తం బురదతో కలుషితమైన నీటితో, దుర్గంధంతో కాలని వాసులు ముక్కు మూసుకొని నడవడానికి ఇబ్బందుల పాలవటమే కాక డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, మొదలైన రోగాల బారిన పడుతున్నారు. మా సమస్యలు వెంటనే



పరిష్కరించాలని కార్యాలచుట్టు తిప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించకుంటే నిరసన చేపడతామని సాయిగార్డేన్ కాలని ప్రసిడెంట్ శ్రీనివాసరెడ్డి, సెక్రటరి స్తంభంకాడి ప్రకాశ్ తెలిపారు.

## మిషన్ భగీరథ గుంతలు, వాహనదారుల తిప్పలు పట్టించుకోని ఉన్నత అధికారులు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో బస్టాండ్ వద్ద గల చౌరస్తా లో వర్ష కొండ నుండి మిషన్ భగీరథ పైపులైను కోమటి కొండాపూర్ తీసుకెళ్లడానికి బాగున్న బీట్ సి సి రోడ్డు తవ్వి పైపులైన్ వేశారు. వర్షం పడటం వలన రోడ్డు మొత్తం గుంతలుగా ఏర్పడింది. ఈ రోడ్డు నుండి రెండు జిల్లాలకు నిజాంబాద్ జిల్లా, అదిలాబాద్ జిల్లాలకు వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు, ఈ పనులు చేపట్టిన గుత్తేదారులు ఈ గుంతల మరమ్మత్తులు చేయకుండా చేతులెత్తేశారు, గత రెండు నెలల నుండి మిషన్ భగీరథ గుంటలతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, నానా తిప్పలు పడుతున్నారు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోగలరు అని వాహనదారులు కోరుచున్నారు.

# బుగ్గారం జి.పి. నిధులపై లోకాయుక్త లో విచారణ

**- పంచాయతీ అధికారులు తప్పుడు నివేదికలు అందజేశారని ఆరోపణ**

**- పలు అభ్యంతరాలు తెలిపిన చుక్క గంగారెడ్డి**

**- విజిలెన్స్ & ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి**

**- పాలకులపై, అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టి, శిక్షించాలని అభ్యర్థన**

**బుగ్గారం సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన




నిధుల దుర్వినియోగం, అధికారుల నిర్లక్ష్యం పై బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ లోకాయుక్త సంస్థలో విచారణ జరిగింది. జిల్లా పంచాయతీ ఉన్నతాధికారులు అందజేసిన నివేదికపై పిర్యాదు దారుడు చుక్క గంగారెడ్డి బుధవారం లోకాయుక్త కు పలు అభ్యంతరాలను తెలియజేశారు. అత్యున్నత స్థానంలో ఉన్న జిల్లా ఉన్నతాధికారులు కూడా బుగ్గారం జి.పి. నిధుల దుర్వినియోగంపై సరైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కోటికి పైగా నిధులు దుర్వినియోగం అయినా పట్టించుకోవడం లేదన్నారు. రూ. 50,00,000 యాబై లక్షలకు పైగా నిధుల దుర్వినియోగం బయట పడి ఆధారాలు అందజేసినా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన లోకాయుక్త సంస్థకు వివరించారు. దుర్వినియోగం అయిన సొమ్ములో మూడున్నర ఏండ్ల క్రితమే రూ. 4,42,761 లు రికవరీ చేసిన అధికారులు లోకాయుక్త కు రూ. 1,77,761 -00 లు మాత్రమే రికవరీ చేశామని తప్పుడు సమాచారం ఇచ్చారని ఆయన సూచించారు. రికవరీ అయిన ఛాలాన్ జిరాక్స్ ప్రతులను ఆయన లోకాయుక్త కు అందజేశారు. చేయని పనులకు దొంగ రికార్డులు సృష్టించి నిధులు డ్రా చేశారని, ఇందుకు వివిధ శాఖల అధికారులు కూడా కుమ్మక్కై సర్వ విధాలుగా సహకరించడం జరిగిందన్నారు. అధికారులు కూడా తప్పుడు వాంగ్మూలం ఇచ్చారని ఆయన సూచించారు. ప్రజా క్షేత్రంలో జరిగిన విచారణలో బయటపడ్డ బోర్ వెల్, త్రాగు నీటిబావి లకు సబంధించిన దొంగ రికార్డులు, దొంగ బిల్లులు , పోర్జరీ సంతకాల పత్రాలు, దొంగ ధృవీకరణ పత్రాలు, దొంగ, తప్పుడు తీర్మానాల పత్రాలు, వార్తా పత్రికలలో ప్రచరితమైన కథనాల ప్రతులు, ఛానల్ లలో ప్రచురితం అయిన వీడియో వార్తల లింక్ లు లోకాయుక్తకు చుక్క గంగారెడ్డి బుధవారం అందజేశారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం -2018 ప్రకారం బాధ్యులైన సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన లోకాయుక్త ను కోరారు. లేని పక్షంలో ఈ ఐదు నెలల వారి పదవీ కాలంలో మరింత ఎక్కువగా నిధుల దుర్వినియోగం జరిగే ప్రమాదం కూడా పొంచి ఉందని అన్నారు. అలాగే విధులను, బాధ్యతలను, వారి అధికారాలను సైతం దుర్వినియోగం చేస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరించి, మరింత ఎక్కువగా నిధుల దుర్వినియోగాన్ని ప్రోత్సహించే విధంగా చేసిన జిల్లా పంచాయతీ ఉన్నతాధికారులను, ఇతర అధికారులను, సమాచార కమీషన్ తీర్పులను, జిల్లా కలెక్టర్ ఆదేశాలను భేఖాతర్ చేసిన అధికారులను అందరినీ కూడా చట్టపరంగా చర్యలు తీసుకొని కటినంగా శిక్షించాలని లోకాయుక్త సంస్థ రిజిస్ట్రార్ ను చుక్క గంగారెడ్డి కోరారు. విజిలెన్స్ %అ% ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో గానీ, ఇతర నిఘా విభాగాల అధికారులతో గానీ సమగ్ర విచారణ జరిపించి బాద్యులందరినీ శిక్షించి, మొత్తం సొమ్ము రికవరీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దాదాపు నాలుగేండ్లు గా చేస్తున్న తన న్యాయ పోరాటానికి ఇక లోకాయుక్త ద్వారానే తగిన న్యాయం జరిగి, దుర్వినియోగం అయిన ప్రజల సొమ్మంతా రికవరీ చేసి, ఇలాంటీ సంఘటనలు మరెక్కడా కూడా పునరావృతం కాకుండా చూడాలని ఆయన లోకాయుక్త ను అభ్యర్థించారు.

# సాంస్కృతిక జీవన విధానాన్ని చిన్నాభిన్నం చేసి ఓట్ల లబ్ధికే 'ఇండియా'భారత్ పేర్లపై వివాదం

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్**

**కోరుట్ల సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
దేశంలో ఎన్నికల హడావిడి వచ్చిందంటే చాలు ప్రజల సాంస్కృతిక జీవన విధానాన్ని చిన్న భిన్నం చేసి ఓట్ల లబ్ధి పోందాలనే ఇండియా భారత్ పేర్ల వివాదాన్ని బిజేపి, ఆర్ ఎస్ ఎస్ తెరపైకి తెచ్చిందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ కార్యనిర్వాహక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆరోపించారు. బుధవారం కోరుట్లలోని తన కార్యాలయంలో పేట భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ.... అసమానతలు లేని సమాజాన్ని సమాంతర దిశలో చూడలని కలలుగన్న ఎందరో మహనీయుల త్యాగాలతో సిద్దించిన భారత స్వాతంత్ర్యంలో ప్రజలంతా కలిసి బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ ద్వారా రాజ్యాంగాన్ని పొందు పర్చుకున్నారని దాన్ని ఇండియన్ కాన్సుట్యూషన్గా ఇంగ్లీష్ లో, భారత రాజ్యాంగంగా తెలుగులో సంబోధిస్తున్నామని గడిచిన 75 సంవత్సరాలుగా రాని వివాదం ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్నాయని దేశంలోని ప్రతిపక్షాలు ఇండియా కూటమిగా ఏర్పడ్డాయాని అందుకే ఇండియా పదాన్ని తొలిగించాలని బిజేపి చూస్తుందని ఇండియా అన్న వాళ్లు విదేశీయులు, భారత్ అన్న వాళ్లు స్వదేశీయులుగా చిత్రీకరణకు కుట్రలు పన్నుతున్నారని ఎటు చేసి రాజ్యాంగానికి విఘాతం కలిగించేలా మనువాదులు వ్యవరిస్తున్నారని పేట భాస్కర్ దుయ్యబట్టారు. దేశంలోని ఎలక్షన్ కార్డ్,పాన్,అధార్ కార్డులు, పాస్పోర్ట్, భారత కరెన్సీ నోట్లతో పాటు అనేక ఆధారిత కార్డులు



పై వున్న ఇండియా పేరును ఎలా తొలిగిస్తారని పేట భాస్కర్ మండిపడ్డారు. దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలన్ని ప్రవేటు వ్యక్తులకు ధారదత్తం చేసి భారత రాజ్యాంగాన్ని ముట్టుకోకుండానే సమూలంగా నిర్వీర్యం చేయాలని రాజ్యాంగం వుండవల్సిన చోట రాజదండం తీసుకవస్తున్న కేంద్ర సర్కారు రాచరిక పాలన వైపు అడుగులు వేస్తోందని మనుస్మృతిని మళ్లీ ఈదేశంలో కొనసాగించాలని ఉవ్విళ్లూరుతు కుట్రలు చేస్తున్న మనువాదుల పై ఈదేశ మూలవాసులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేట భాస్కర్ కోరారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**జనగామ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
మహాత్మా జ్యోతిభ ఫూలే పాఠశాల, జూనియర్ కళాశాల కరుణాపురంలో ప్రిన్సిపాల్ డాక్టర్ గురు బ్రహ్మం అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ముఖ్య అతిథి, మురళి, ప్రిన్సిపాల్ గురు బ్రహ్మం పూలమాలలు వేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హెచ్ఎం, స్పోకెన్ ఇంగ్లీష్ , లైఫ్ స్కిల్స్ ట్రేనర్, కవి,గాయకులు, రచయిత, ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ పోయట్, సనత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్, విశ్వంభర సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రేణుకుంట్ల మురళి మాట్లాడుతూ.... తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థులకు బంగారు భవిష్యత్ ను ఇస్తారని సమాజంలో గురువు కు అత్యున్నతమైన స్థానం ఉంటుందని గురువులేని విద్య గుడిదే నని,ప్రత్యక్షంగా కనబడే దేవుళ్ళు ఉపాధ్యాయులేనని, విద్యార్థులకు మానసిక వికాసం, భాషా నైపుణ్యాలు,నైతిక విలువలు, కష్టపడి చదువద్దు ఇష్టపడి చదవాలని తన ఆట,పాట,మాట లతో త్రి భాష సూత్రములు పాటిస్తూ పలు తెలుగు, ఇంగ్లీష్ కథలు చెపుతూ,తాను తెలుగు మీడియం లో చదివి,తెలుగు,ఇంగ్లీష్ భాషలలో వందల కొద్దీ పద్యాలు రాసి, అంతర్జాతీయ ఇంగ్లీష్ కవి,రచయిత,
ఆథర్ గా ఎదగడానికి కారకులైన జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు శిరస్సు వంచి నమస్కరించి పాదాభివందనం చేస్తూ,విద్యార్థులనుద్దేసించి మాట్లాడుతూ ఏది తనంతట తాను నీదారి చేరదని,శోధించి సాధించాలని, విజయానికి అడ్డ దారులు ఉండవని,నిర్దిష్ట లక్ష్యం ఉంటే కష్టపడి నిరంతర కృషి, సాధన చేస్తేనే గమ్యం చేరుకోవచ్చని, కన్న తల్లిదండ్రులు,
అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్నిచ్చిన గురువులకు, మాతృభూమి కి మంచి పేరు వస్తుందని తెలిపారు. దేశభక్తి, మహనీయుల పాటలు పాడి విద్యార్థులను ఉత్తేజ పరుస్తూ, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పాఠశాల, కళాశాలలో విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మంజుల, వార్డన్ ధరణి, ఉపాధ్యాయ బృందం రాజు, పద్మ, మైమున్న, పిఈటి, నర్సు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో కృష్ణాష్టమీ వేడుకలు కృష్ణుడు, గోపికా వేషధారణలలో ఆకట్టుకున్న చిన్నారులు



**చిగురుమామిడి సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో గల ఆక్స్ఫర్డ్ పాఠశాలలో బుదవారం కృష్ణాష్టమీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అబ్బాయిలు కృష్ణుడి వేషధారణలో అమ్మాయిలు గోపికా వేషధారణలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ.... పాఠశాలలో విద్య తో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అటలు పాటలు మనం జరుపుకునే అన్ని పండుగల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ ఉపాధ్యాయులు మంజుల, రూప, రమ్య, శైలజ, సనా, సంధ్య, సమత, స్వాగతిక డిగల్, మైఖేల్ కుజుర్, సావిత్రి, మాలిక్ మరియు తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటింగ్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించిన జడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్



**జమ్మికుంట సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
జమ్మికుంట మండలంలోని అంకుశ పూర్ గ్రామంలో నిర్వహించినటు వంటి మాకు ఓటింగ్ విధానాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు నిండిన యువతీ యువకులు అందరు కూడా నూతన ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా వారు కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అందరూ కూడా ఓటింగ్ పాల్గొనాలని సూచించారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది, నూతన రాజకీయ వ్యవస్థను నిర్మాణం చేసేది ఓటు హక్కు అని వారు గుర్తు చేశారు. జనవరి 25 తారీఖున ఓటర్ల దినోత్సవం గా భారత ప్రభుత్వం ప్రకటించిందని వారు గుర్తు చేశారు. ఓటు హక్కు అనేది గతంలో కొన్ని వర్గాలకు మాత్రమే ఉండేదని, డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో అన్ని వర్గాలకు అన్ని జాతులకు ఓటు హక్కు కల్పించిన గొప్ప మహనీయుడని వారు కొనియాడారు. భారత రాజ్యాంగంలో ఓటు హక్కు విలువ ఎంతో గొప్పదని వారు గుర్తు చేశారు. ఓటు హక్కును వినియోగించడం మన నైతిక బాద్యతగా వారు గ్రామ ప్రజలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంకుశ పూర్ సర్పంచ్ కంది రాజిరెడ్డి మాకు ఓటు నిర్వాహకురాలు హేమలత, బిఎల్ఓ, శారద ఆయా వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సారంగాపూర్, మోరపెల్లి గ్రామాల నుండి పలువురు టిఆర్ఎస్ లో చేరిక



**జగిత్యాల రూరల్ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా యువజన అధ్యక్షులు బొల్లె అనిల్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సారంగాపూర్ ఇన్చార్జి మీసాల సాయిలు, జిల్లా అధికార ప్రతినిధి ధూమాల పెద్ద గంగారం మరియు 50 మంది కార్యవర్గ సభ్యులు, మోరపల్లి గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు దీకొండ రమేష్ ఆధ్వర్యంలో 15 మంది కార్యవర్గ సభ్యులు, గ్రామానికి చెందిన వడ్డెర సంఘం అధ్యక్షులు గోపాల్ అధ్వర్యంలో 20 మంది కార్యవర్గ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం గ్రామశాఖ మాజీ అధ్యక్షులు బేతి రాజిరెడ్డి కి మంజూరైన 1,50,000 సీఎం సహాయని చెక్కును అందజేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగారాం, దావ సురేష్, పాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, జిల్లా రైతు బందు సమితి సభ్యులు కట్ట రాజేందర్, కమలాకర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు రాజీ రెడ్డి,యూత్ అధ్యక్షులు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణానికి చెందిన 54 మంది లబ్దిదారులకు సీఎం సహాయనిది ద్వారా మంజూరైన రూ. 19 లక్షల 54 వేల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో లబ్దిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. పాల్గొన్న మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు ధుమాల రాజ్ కుమార్, ఓల్లెం మల్లేశం, సమిండ్ల శ్రీనివాస్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు

## ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**హుజూరాబాద్ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని పాఠశాలల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలోని విద్యార్థులందరూ గోపిక, శ్రీకృష్ణుని వేషధారణలో పాఠశాలకు వచ్చి సందడి చేశారు. ఈ సందర్భంగా గోపికమ్మలు శ్రీకృష్ణులతో కలిసి కోలాట నృత్యాలు చేశారు. తదనంతరం పాఠశాలలో జరిగిన ఉట్టి కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. పిల్లలే కాకుండా పాఠశాలలో టీచర్లు కూడా ఈ ఉట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ.... గత కొన్ని సంవత్సరాలుగా మన సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలిసే విధంగా ప్రతి కార్యక్రమాన్ని విజ్ఞాన నెక్స్ట్ జెన్ పాఠశాలలో ఘనంగా జరుపుకుంటామని ఇదే సందర్భంగా బుధవారం జరిగిన కృష్ణాష్టమి వేడుకలను కూడా ఘనంగా జరిపామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జన్మదిన వేడుకలు



**జనగామ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
హన్మకొండ లోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆధ్వర్యంలో లింగాలగణపురం మండలం కళ్లెం గ్రామస్తుడైన బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మబ్బు కరుణాకర్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కరుణాకర్ కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, కళ్లెం గ్రామ మాజీ సర్పంచ్ మార్పు శ్రీనివాస్ రెడ్డి, స్నేహ యూత్ అధ్యక్షులు మబ్బు క్రాంతి కుమార్ 50 మంది యువకులచే బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కరుణాకర్ ఎమ్మెల్సీ ని కలిశారు.

## వడిచర్ల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం



**జనగామ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
జనగామ జిల్లా లింగాల గణపురం మండలం వడిచర్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గండి కార్తీక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు గండి సుకేష్ ,ప్రధాన కార్యదర్శి జోగు ప్రశాంత్, సహాయ కార్యదర్శి బొత్త కింది మహేందర్, కోశాధికారి కడారి వరుణ్, గౌరవ అధ్యక్షులు ఎర్రవెల్లి యాకన్న, జోగు ప్రశాంత్, బొట్ల శ్రీనివాస్, సలహాదారులు గండి మహేష్, గుగ్గిళ్ళ హరీష్, గండి మహేష్ (మేస్త్రి), పబ్లిసిటీ గండి సందీప్, గండి సంపత్, కార్యవర్గ సభ్యులు గండి సాయికుమార్, గండి రవి, గండి అశోక్, జోగు సందీప్, ఎర్రవెల్లి ప్రశాంత్, గండి కుమార్, గండి సాయికిరణ్, గండి అనిల్, ఎర్ర అక్షయ్ లను ఎన్నుకున్నారు.

## వెంకిర్యాలలో ప్రాథమిక పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



**జనగామ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
జనగామ జిల్లా వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జరుపుకునే కృష్ణాష్టమి వేడుకలను పిల్లలు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థుల నృత్యాలు అందరినీ అలరించాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్, లలిత, స్రవంతి , విద్యారాణి, జగదాంబ, స్వరూప, ఆయాలు లక్ష్మీ, ఎలేంద్ర విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్న కాశిరెడ్డి ఆదిరెడ్డి అభినందనలు తెలిపిన హడుప్సా సభ్యులు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
మండలంలోని ములుకనూర్ లోని ఎస్ఆర్కే స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును హనుమకొండ (పశ్చిమ) ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ చేతుల మీదుగా మంగళవారం అందుకున్నారు. ఈ ఏడాది జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను విద్యాశాఖ సోమవారం ప్రకటించింది. గురుపుజోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ అవార్డులు ప్రధానం చేశారు. అయితే ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్), హడుప్సా (హనుమకొండ జిల్లా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్) హనుమకొండ జిల్లా నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు ఈ పురస్కారాలకు ఎంపికయ్యారు. కాగా భీమదేవరపల్లి మండలం నుండి కాశిరెడ్డి ఆదిరెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఆయన గత ముప్పై సం.లుగా విద్యా సేవతో పాటు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవలు అందిస్తున్నారు. 1993 నుండి ఇప్పటి వరకు ప్రైవేట్ విద్యారంగంలో కొన్ని వేల మంది విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దారు. వారు నేడు వివిధ హోదాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో, దేశ విదేశాల్లో స్థిరపడ్డారు. ఆదిరెడ్డి ట్రస్మా ఆవిర్భావం నుండి మండల కార్యవర్గ సభ్యుడి నుండి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరకు వివిధ హోదాల్లో పనిచేశారు. మొదటగా భీమదేవరపల్లి ట్రస్మా కార్యవర్గ సభ్యుడిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం కరీంనగర్ జిల్లా మీడియా ఇంచార్జ్, హుస్నాబాద్ నియోజకవర్గ ట్రెజరర్, కార్యదర్శిగా, వరంగల్ ట్రస్మా (వడుప్సా) ఉపాధ్యక్షుడిగా పనిచేసాడు. 2020 నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ%. తనకు అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, జిల్లా అధ్యక్షులు వర్ధమాన్ జనార్ధన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, డీఈవో అబ్దుల్ హై తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి వారి వద్ద నుండి అందినంత డబ్బులు తీసుకొని దొరకకుండా తిరుగుతున్న ఈరా ప్రశాంత్ తండ్రి పేరు చీరాలు వయసు 35 సంవత్సరాలు కులం ఎస్సీ మాదిగ ఉంటే రియల్ ఎస్టేట్ బిజినెస్ బ్రోకర్ నివాసం కేశవాపూర్ గ్రామం ఎల్కాతుర్తి మండలం ప్రస్తుత నివాసం భీమారం హనుమకొండ అనే వ్యక్తి ప్రభుత్వ కళాశాలలో కోర్టులలో ఔట్సోర్సింగ్ పోస్టులు ఇప్పిస్తానని బాధితుల వద్ద నుండి డబ్బులు తీసుకుని మోసం చేయగా అందులో ఒక బాధితుడు అయినా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన పట్టేం సాయికుమార్ ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టగా కేసు నమోదు చేసి నిందితుని కోసం వెతుకుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు ఈరోజు నిందితున్ని బాబుపేట క్రాస్ వద్ద తన మోటార్ సైకిల్ పై హనుమకొండ కు వెళ్తుండగా ఎలుకదుర్తి పోలీసు వారు అతన్ని పట్టుకుని విచారించగా తాను సులభంగా డబ్బులు సంపాదించి జల్సాలు చేయాలని అనుకొని గత కొన్ని సంవత్సరాల నుండి మండలంలోని చుట్టు ప్రక్కల ప్రాంతాలైన కమలాపూర్ కాజీపేట



చిల్పూర్ మిల్స్ కాలనీ హనుమకొండ లో గోపాల్పూర్ ఇతర ప్రాంతాల్లో అనేకమంది యువతి యువకులను మిషన్ ఆస్పత్రి ఎంజీఎం ఆసుపత్రిలో ఏఎన్ఎం జీఎన్ఎమ్ ల్యాబ్ టెక్నీషియన్ సెక్యూరిటీ గార్డ్స్ కంప్యూటర్ ఆపరేటర్ గురుకుల హాస్టల్ లో సూపర్వైజర్ ఉద్యోగం నర్సింగ్ కోర్టులో అటెండర్ రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని మోసం చేస్తున్నానని చెప్పాడు పోలీస్ నిందితుని వద్ద నుండి నకిలీ జాబ్ ఆర్డర్ కాపీలు, నేరస్థుని వద్ద నుండి లక్ష రూపాయలు నగదు, రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్, స్వాధీన పరచుకున్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం నిరసన



**జమ్మికుంట సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని మండిపడ్డ సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి. జమ్మికుంట గాంధీ చౌరస్తా లో నిరసన. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ దేశ సంపదను అమ్ముతూ, తనఖ పెడుతూ దేశ భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న బిజెపి విధానాలను తిప్పికొట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరు వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని సామాన్యుడు బతకలేని పరిస్థితి దాపురించిందన్నారు మందులపై నిత్యవసర వస్తువుల పై జిఎస్టిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పాలన కొనసాగిస్తుందన్నారు. ఇప్పటికే కోటిన్నర ఉద్యోగాలు ఊడబెరికారన్నారు. జన్ధన్ ఖాతాల్లో అర్ధ రూపాయి కూడా జమ చేయలేదని ఎద్దేవా చేశారు. ఉపాధి హామీ నిధులు కుదించారని వెంటనే ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నియోజవర్గానికి లక్ష ఎకరాల సాగునీరు నిరుద్యోగ భృతి పూర్తిగా మర్చిపోయారన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ఒక్క డీఎస్సీ కూడా వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం మూలంగా అనేకమంది అర్హులు సంక్షేమ పథకాలకు దూరమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్ జోన్ కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, దండిగారి సతీష్, జక్కుల రమేష్ యాదవ్, నాయకులు రావుల ఓదెలు బైరం సమ్మయ్య కన్నం సదానందం సాయి రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ బీజేపీ ఎమ్మెల్యేగా దరఖాస్తు చేసిన డాక్టర్ మోహనకృష్ణ భార్గవ

### - 2018 ఎన్నికలలో పోటీ చేసిన అనుభవం
### - 30 వేల చేనేత ఓట్ బ్యాంకుకు ప్రతినిధిగా గెలుపుపై ధీమా వ్యక్తం

**జనగామ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త, కవి, రచయిత, వక్త, సమాజ సేవకులు, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ నుండి అవకాశం కల్పించాల్సిందిగా బీజేపీ స్టేట్ పార్టీ ఆఫీస్ లో అభ్యర్థనను సమర్పించారు. గత 2018 సార్వత్రిక ఎన్నికలలో జనగామ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ గా పోటీ చేసిన మోహనకృష్ణ, నేడు 30వేల పద్మశాలీ ఓటు బ్యాంకుకు ప్రతినిధిగా తనకు తప్పకుండా అవకాశం మరియు ఖచ్చితంగా గెలుపు సొంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అత్యంత నిరుపేద చేనేత కుటుంబం నుండి నాయకుడిగా ఎదిగిన మోహనకృష్ణ వేద పండితుడిగా, జ్యోతిష్య శాస్త్రవేత్తగా, సామాజిక కవిగా, రచయితగా, సమాజ సేవకుడిగా, ప్రజా నాయకుడిగా జనగామాకు ఎన్నో సేవలు అందించారు,. తన రచనలు, ప్రసంగాలతో చైతన్యం తీసుకువచ్చారు. అంతే కాకుండా ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు తనసొంతం చేసుకొని



జనగామ కీర్తిని పెంచారు. ప్రజల మనిషిగా గుర్తింపు పొందారు. అనేక ధార్మిక, సామాజిక కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నారు. అతి తక్కువ వయసులోనే ఎంతో గొప్ప కీర్తిప్రతిష్టలు సొంతం చేసుకున్న మోహనకృష్ణ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వారు మీడియా తో మాట్లాడుతూ స్థానిక వాదం, బీసీ వాదం బలపడుతున్న తరుణంలో బీజేపీ అధిష్టానం తనకు తప్పకుండా అవకాశం కల్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గీకురు రవీందర్



**చిగురుమామిడి సెప్టెంబర్ 06 ( ప్రజా మంటలు):**
బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రస్తుత చిగురుమామిడికి చెందిన గీకురు రవీందర్ ను నియామకం చేస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రం అందజేస్తూ, రెండుసార్లు సర్పంచ్ గా ప్రస్తుతం జడ్పిటిసి సభ్యునిగా 25 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ ఉండి, బీసీ సంక్షేమము పట్ల అవగాహనతో నిరంతరం బహుజన ప్రయోజనాల కోసం పోరాడే తత్వమున్న వ్యక్తిని నియామకం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పదవి ఇవ్వడం పట్ల హర్షం వెలిబుచ్చుతూ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. బీసీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సంక్షేమ సంఘం అభివృద్ధికి పాటుపడుతానన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియామకం చేసిన జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గారికి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి పండుగ బాలు ముదిరాజ్ గారికి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారికి మరియు బీసీ సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## జనగామలో జర్నలిస్ట్ డే సెలబ్రేషన్



**జనగామ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
వాసవి వనిత క్లబ్ గెలాక్సీ జనగామ ఆధ్వర్యంలో బుధవారం జనగామలో వివిధ పత్రికలలో పని చేస్తున్న విలేకరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ గెలాక్సీ ప్రెసిడెంట్ తోడుపునూరి కవిత, ట్రెజరర్ వంగపల్లి వనిత, బిందు, రమ్య, వాసవి గెలాక్సీ సెక్రటరీ తోడుపునూరి ప్రసాద్, వంగపల్లి చంద్రశేఖర్, గట్టు శ్రీను, వోరుగంటి నటరాజ పాల్గొన్నారు.

## ఎలక్టరల్ లిటరసి క్లబ్ విద్యార్థులకు స్కిట్, పాటల రచనల పోటీలు

**జనగామ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
ఎలక్టరల్ లిటరసి క్లబ్ విద్యార్థులకు స్కిట్, పాటల రచనల పోటీలు నిర్వహించి, వాటికి జిల్లా, రాష్ట్ర స్థాయిలో బహుమతులు ఇస్తామని జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్కిట్ పోటీలు 9 నుండి 12 వ తరగతి చదువుతున్న వారు ఒక కేటగిరీ గా, డిగ్రీ ఆ పైన చదువుతున్న వారు ఇంకొక కేటగిరీ గా నామినేషన్ లు తీసుకోబడునని తెలిపారు. ఇలా తయారు చేసి వేసే స్కిట్ లు ఎక్కువగా యువ ఓటర్లు, పట్టణ ఓటర్లు ఎక్కువగా ఓటింగ్ లో పాల్గొనేలా, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నైతికముగా ఓటు వేయడం , స్వేచ్ఛయుత వాతావరణం లో ఓటు వేసే విధానాలపై అవగాహన కలిగించేవి గా ఉండాలన్నారు. ఇలా వచ్చిన స్కిట్ లలో నుండి జిల్లా స్తాయిలో మొదటి బహుమతికి 10 వేలు, సర్టిఫికెట్, రెండవ బహుమతికి 8వేలు సర్టిఫికెట్, మూడవ బహుమతికి 5వేలు సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ స్కిట్ లు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో దేనిలోనైనా చేయవచ్చును. జిల్లా స్థాయిలో ఎన్నిక కాబడిన స్కిట్ లు రాష్ట్ర స్థాయికి పంపబడును. రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ, (20000, సర్టిఫికెట్) ద్వితీయ, (15000, సర్టిఫికెట్) తృతీయ బహుమతులు (12000 సర్టిఫికెట్) ఇవ్వబడునని తెలిపారు. అదే విధముగా 9 నుండి 12 వ తరగతి విద్యార్థులకు పద్యాలు, పాటలరచన పోటీలు కూడా కలవన్నారు. వీటిలో జిల్లా స్థాయిలో ప్రథమ, (5000, సర్టిఫికెట్) ద్వితీయ,( 40000 సర్టిఫికెట్) తృతీయ బహుమతులు (3000 సర్టిఫికెట్) ఇవ్వబడుతుందని వివరించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో ప్రథమ, (10000 మరియు సర్టిఫికెట్) ద్వితీయ, ( 8000 సర్టిఫికెట్) తృతీయ బహుమతులు (5000 సర్టిఫికెట్) ఇవ్వబడును. పాటలు, పద్యాలు కూడా నాలుగు భాషలలో దేనిలోనైనా ఉండవచ్చునని,జిల్లా స్థాయిలో వచ్చిన అన్ని ఎంట్రీ లను ఎన్నికల కమిటీ పరిశీలించి, సెలక్ట్ చేయబడునని, అన్ని పాఠశాలలోని 9వ మరియు 10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు, అన్ని కాలేజీలలోని ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు ఆయా కేటగిరీలలో వారి నామినేషన్లు అందజేయాలని కలెక్టర్ కోరారు.

# మానసిక దౌర్బల్యంలో విపక్షాలు..!

భారత్ అన్న పేరును కూడా జీర్ణించుకోలేని దుస్థితి, దౌర్భాగ్య స్థితిలో మన దేశంలోని విపక్షాలు ఉన్నాయి. వారి కిచిడీ కూటమికి పెట్టుకున్న ఇండియా పేరును చూసి భయపడి .. ఇండియా స్థానంలో భారత్ పేరును పెట్టుకున్నారని అంటూ ఆ కూటమి నేతలు చేసిన విమర్శలు చూస్తుంటే వీరు మన నేతలుగా ఉన్నందుకు సిగ్గుపడాలి. తనకుతాను ఓ గొప్ప మేధావిగా వర్ణించుకునే జైరామ్ రమేశ్ చేసిన విమర్శలు సిగ్గుతో తల దించుకునేలా ఉన్నాయి. అలాగే తానూ మేధావిననని ప్రకటించుకునే ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసిన నవ్వుల పాలయ్యారు. మన సంస్కృతి సంప్రదాయాలను సవాల్ చేస్తున్న డిఎంకె అధినేత స్టాలిన్ కూడా ఇలాగే వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాల ఐక్యతా బలాన్ని బీజేపీ గుర్తించిందని, అందుకే ఇండియా అనే పేరు వింటేనే భయపడుతోందని స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఆయన మానసిక దౌర్బల్యాన్ని సూచిస్తోంది. నిజానికి భారతదేశం అన్నది ఇవాళ కొత్తగా వచ్చిచేరలేదు. ప్రధాని మోడీ దీనిని ఎక్కడి నుంచో ఎత్తుకుని రాలేదు. ఇండియా పేరును భారత్‌గా మోడీ ఏమీ తర్జుమా చేయలేదు. భారత్ అన్న పదం కొత్తగా వచ్చినట్లుగా గగ్గోలు పెడుతున్న నేతలు ఇది గమనించి వ్యాఖ్యలు చేసివుంటే గౌరవంగా ఉండేది. అలాకాకుండా వారు చేసిన వ్యాఖ్యలు...దేశాన్ని అవమానించినట్లుగానే భావించాలి. ఇండియా పేరుని భారత్‌గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వాదనలో అర్థం లేదు. రాజ్యాంగంలోనే భారత్ పేరు ప్రస్పుటంగా ఉంది. సెప్టెంబర్ 9న జీ 20 సదస్సు ముగియనుంది. ఈ సందర్భంగా విపక్షాలకు ప్రత్యేక విందుకు ఆహ్వానించారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అయితే...ఈ ఆహ్వానపత్రికలో భారత్ అని ఉండటంపై విపక్షాలు మండి పడుతున్నాయి. ఇండియా అంటే భారత్ అన్న సోయి కూడా లేని విపక్షాలు తమ కిచిడీ కూటమి పేరు ఇండియా కావున పేరు మార్చారని చేస్తున్న వితండవాదం నవ్వు తెప్పించేదిగా ఉంది. మన దేశం పేరును ఆంగ్లంలోనూ' ఇండియా'నుంచి ' భారత్ మార్చబోతున్నారని గగ్గోలు చేస్తున్న వారు..భారత్ అన్న పదం ఇంగ్లీష్‌లోనూ పలికితే వచ్చే నష్టం ఏమిటన్నది అర్థం కావడం లేదు. దేశాన్ని ఏలిన, రాష్ట్రాలను ఏలుతున్న కాంగ్రెస్, ఆప్, టిఎంసి, డిఎంకె తదితర పార్టీలు పిచ్చిపట్టినట్లుగా చేస్తున్న వాదనలు, వ్యాఖ్యలు దేశాన్ని అవమానించేవిగా ఉంటున్నాయి. భారత్ అధ్యక్షతన ఈ వారాంతంలో జి20 శిఖరాగ్ర సదస్సు దేశరాజధాని న్యూఢిల్లీలో జరగనుంది. ఈ సమావేశానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నేతలు హాజరు అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే వీరికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 9న వీరికి ప్రత్యేక విందుఏర్పాటు చేశారు. ఈ విందు కోసం ఇప్పటికే రాష్ట్రపతి భవన్‌నుంచి అతిథులకు ఆహ్వానాలు అందాయి. అయితే ఈ ఆహ్వానంపై 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా ' ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించి ఉండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తమకు అందిన ఆహ్వానంలో ఈ మార్పును గుర్తించిన కాంగ్రెస్ పారీ టట్విట్టర్ వేదికగా కేంద్రప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది.నిజానికి ప్రసిడెంట్ అన్న పదం కూడా తొలగించి అధ్యక్ష్ అన్న పదం జోడించి ఉంటే బాగుండేది. పూర్తి భారతీయీకరణ జరిగేది. 'రాజ్యాంగం లోని ఆర్టికల్ 1లో ఇంతకు ముందు 'ఇండియా: అది భారత్' అని ఉంటుంది. అటు జి20 సదస్సు కోసం రూపొందించిన బుక్‌లెట్‌లో కూడా దేశం పేరును 'భారత్'గా పేర్కొన్నారు. ' భారత్, మదర్ ఆఫ్ డెమోక్రసీ' అని అందులో రాశారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశం పేరు మార్పుపై ఊహాగానాలు జోరందు కున్నాయి. ఆంగ్లంలోనూ 'ఇండియా'నుంచి 'భారత్'గా పేరు మారుస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం తీసుకురానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రాజ్యాంగంలో 'ఇండియా: దట్ ఈజ్ భారత్'అని ఉండగా.. ఇకపై ' భారత్' అని మాత్రమే ఉండేలా సవరణ చేయనున్నట్లు తెలుస్తోంది. పేరు మార్పుతో ఉలిక్కిపడ్డ ఇండియా కూటమి నేతలు తమకు తోచిన వ్యాఖ్యలను చేసారు. రాష్ట్రాల సమాఖ్య పైనా జరుగుతున్న దాడి అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ సామాజిక మాధ్యమాల వేదికగా కేంద్రంపై ధ్వజమెత్తారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సహా ప్రతిపక్షాలకు చెందిన పలువురు నేతలు కూడా కేంద్రం తీరుపై తమకు తోచిన విధంగా మండిపడ్డారు. ఈ నెల 18నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఈ ప్రతిపాదనలు తీసుకురానున్నట్లు విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరో వైపు అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కూడాదీనిపై ఓ ట్వీట్ చేశారు.' రిపబ్లిక్ ఆఫ్ భారత్..మన నాగరికత అమృత్‌కాల్ వైపు వేగంగా అడుగులు వేస్తుండడం గర్వంగా ఉంది' అని రాసుకొచ్చారు. దేశం పేరు మార్పుపై వస్తున్న ఊహాగానాలకు ఈ ట్వీట్ మరింత బలం చేకూర్చినట్లు అయింది. కేంద్రంలోని అధికార ఎన్‌డిఎ కూటమిపై పోరుకు జట్టు కట్టిన విపక్షాలు తమ కూటమి పేరును ' ఇండియా' అని ప్రకటించిన విషయం తెలిసిందే. దేశం పేరు మీద తమ కూటమికి పేరు పెట్టుకోవడంపై అప్పట్లో బిజెపి నేతలనుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆ తర్వాత దేశం పేరును 'భారత్'అని మార్చాలంటూ డిమాండ్లు కూడా వినిపించాయి. నిజానికి మనదేశం పేరు భారత్ అని..దానిని కొనసాగిం చాలని మేధావులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

# సందేహం



ఒకానొక ఊరిలో జయమ్మ, కాంతయ్య అనే దంపతులుండేవారు. వారికి చింటూ అనే చిన్న పిల్లవాడు. చింటూకి ఐదేళ్ళు. చింటూ చిన్నపిల్లవాడే అయినా వాడి పొట్టనిండా బోలెడు సందేహాలు ఉండేవి. ఒకరోజు అమ్మ జయమ్మ దగ్గరకు వెళ్ళి అమ్మా! అమ్మా! నువ్వు రోజూనాకు పాలు ఇస్తావు కదా? మరి ఆ పాలు ఎక్కడినుండి వస్తాయి? ఎవరిస్తారు? అని అడిగాడు. అది విన్న జయమ్మ నవ్వుతూ మనకి పాలు ఆవు, గేదె ఇస్తాయి. అంది నవ్వుతూ. ఇంతకీ ఆవా? గేదా? అని అడిగాడు మళ్ళీ. ఆవు చింటూ. అంది మరింతగా కొడుకు మేధస్సుకు మురిసిపోతూ.

సాధారణంగా చింటూ లేచేసరికే పాలు రావడం, జయమ్మ కాచడం జరిగిపోతుంది. లేచేసరికి ఎదురుగా జయమ్మ పాలు ఇవ్వడం, వాటిని చింటూ తాగేయటం జరుగుతుంది కదా? అందుకే తనకి లేచేసరికి పాలు ఎక్కడ్నించి వస్తున్నాయో సందేహం వచ్చింది.

కానీ ఒక రోజు ఉదయానే లేచాడు చింటూ. చింటూ కళ్ళముందే ఒక అబ్బాయి రావడం, పాలు గిన్నెలో పోయడం, వెళ్ళిపోవడం చూసాడు. వెంటనే సరాసరి తల్లి దగ్గరకి వచ్చి అమ్మా! అంటూ కన్నీళ్ళు తుడుచుకుంటూ నిలబడ్డాడు. అది గమనించిన జయమ్మ "అరెరె! ఏమ్మా చింటూ అప్పుడే లేచావు? లేవడంతోటి ఏడుస్తున్నావు - అంటూ కంగారుపడి చేతుల్లోకి తీసుకుంది. అప్పుడు చింటూ కళ్ళు తుడుచుకుని కిందికి దిగుతూ "నువ్వు నన్ను ఎత్తుకోవద్దు'అన్నాడు మరింతగా దూరంగా కూర్చుంటూ బుంగమూతి పెట్టుకుని. ఆ మాటకు తల్లి మరింత కంగారు పడిరది.

"ఎందుకమ్మా? నేనేం చేసాను?" అడిగింది దగ్గరగా కూర్చుంటూ. దాంతో కాస్తంత స్తిమితపడి

"మరి మరీ. నువ్వెందుకు అబద్ధం చెప్పావు? మా టీచర్ చెప్పింది అబద్ధం చెప్పినవాళ్ళు బ్యాడ్ అని" అన్నాడు కోపంగా.

"నేనా? నీతోనా అబద్ధమా? ఎప్పుడు చెప్పానమ్మా?" అడిగింది మళ్ళీ జయమ్మ

మరి మరి నువ్వు మనకి పాలు ఆవు ఇస్తుందని చెప్పావు కదా? అన్నాడు. అందుకు సమాధానంగా జయమ్మ అవును. ఇపుడెవరు కాదన్నారు? అంది ఆశ్చర్యంగా

మరి పొద్దున్నే లేచి చూస్తే పాలు ఎవరో ఒక అబ్బాయి ఇచ్చాడు. నువ్వేమో ఆవు అన్నావు. అనేసరికి జయమ్మకి నవ్వు ఆగలేదు. "అదా? పాలు తెచ్చేది అబ్బాయే.. కాకుంటే పాలు ఇచ్చేది ఆవు. పాలు ఆవు ఇస్తే ఈ అబ్బాయి ఆ పాలన్నీ తన డబ్బాలో పోసుకుని మన ఇంటికి, మన ఎదురుగా ఉన్న ఆంటీ ఇంటికి తెచ్చి ఇస్తాడన్నమాట" అని సమాధాన పరుస్తూ ఇవ్వడానికి, తేవడానికి తేడా తెలియదురా మా చింటూగాడికీ" అంటూ మరింతగా ముద్దుచేసింది తల్లి జయమ్మ.

శైలజామిత్ర - హైదరాబాద్, ఫోన్: 9290900879

# వర్షంలో టూవీలర్ నడుపుతున్నారా..?



వర్షాలతో రోడ్లు చెరువుల్లా మారుతున్నాయి. వర్షంలో బయటకు వెళ్లాలంటేనే హడలిపోతున్నారు. ఇక వాహనాల్లో తిరగాలంటే వామ్మో అంటున్నారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పుడు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకపోవడమే మంచిది. అయితే వర్షంలో టూవీలర్ నడపాలంటే రిస్క్ ఎక్కువ. రోడ్డుపై ఎక్కడ గుంతలు ఉంటాయో తెలియదు. ఎక్కడ మ్యాన్‌హెూల్ తెరిచి ఉంటుందో తెలియదు. మొత్తం వర్షపు నీరే కనిపిస్తున్నప్పుడు రోడ్లపై టూవీలర్లు నడపడం కష్టమే. వర్షం సాధారణంగా ఉన్నప్పుడు కూడా బైక్ లేదా స్కూటర్ చాలా జాగ్రత్తగా నడపాలి. లేకపోతే ప్రమాదాల బారిన పడాల్సి వస్తుంది. మరి వర్షంలో టూవీలర్ నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోండి. టూవీలర్లకు టైర్లు బాగుండటం చాలా ముఖ్యం. బైక్‌ను రోడ్డుకు కలిపేది టైర్లే. కాంటాక్ట్ ప్యాచ్ బలహీనంగా ఉండటం మంచిది కాదు. రేస్ ట్రాక్‌పై దూసుకెళ్లే స్పోర్ట్స్ బైకులతో పోలిస్తే రోడ్లపై తిరిగే టూవీలర్ల ట్రెడ్, ప్యాటర్న్ భిన్నంగా ఉంటుంది. ఇండియాలో ఏడాదంతా వర్షాలు కురవవు కాబట్టి బైకుకు రెయిన్ టైర్ అవసరం లేదు. అయితే పొడి వాతావరణంలో, తడి వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తిరిగేలా టైర్లు ఉండాలి. టైర్లలో ఏదైనా లోపం ఉంటే వెంటనే సరిచేయించాలి.

బండికే కాదు, బండి నడిపేవారికి కూడా వర్షంలో రక్షణ అవసరం. వర్షంలో తడుస్తూ డ్రైవ్ చేయడం అంత ఈజీ కాదు. అందుకే వర్షాకాలంలో రైడింగ్ గేర్ సిద్ధం చేసుకోవాలి. వర్షంలో తడవకుండ బండి నడుపుతూ వెళ్లొచ్చు. వాటర్ ప్రూఫ్ రైడింగ్ గేర్ కొనడం మంచిది. మార్కెట్లో చాలా ఆప్షన్స్ ఉంటాయి. వర్షాకాలంలో రెండు నెలలు ఉపయోగించడానికి కాబట్టి ఖరీదైనవి కొనాల్సిన అవసరం లేదు. వర్షం మొదలవుతున్న సమయంలో టూవీలర్‌పై రోడ్లపై వెళ్లకపోవడం మంచిది. వర్షం ప్రారంభంలోనే రోడ్లపై జారిపడే అవకాశాలు ఎక్కువ. వర్షం తగ్గే అవకాశం ఉందేమో చూడాలి. తగ్గకపోతే నిదానంగా బయల్దేరాలి. అప్పుడు కూడా రోడ్లపై కొన్ని స్పాట్స్ డేంజరస్‌గా ఉంటాయి. కాబట్టి వేగంగా కాకుండా నెమ్మదిగా వెళ్లడం మంచిది. నీళ్లు ఎక్కువగా నిలిచి ఉన్న రోడ్లపై ప్రయాణించకపోవడమే మంచిది.

టూవీలర్‌ను వేర్వేరు పరిస్థితుల్లో, వేర్వేరు రోడ్లపై ఎలా నడపాలన్న దానిపై శిక్షణ ఇచ్చే కేంద్రాలు ఉంటాయి. మీకు దగ్గర్లో అలాంటి సెంటర్లు ఉంటే వెళ్లండి. అక్కడ టిప్స్, ట్రిక్స్ నేర్చుకోవచ్చు. ఏదేమైనా రోడ్లపై రిస్కులు మాత్రం చేయొద్దు. అవసరం అయితే తప్ప వర్షంలో డ్రైవ్ చేయొద్దు.

ఇబ్బందిగా ఉన్నప్పుడు మీ కంఫర్ట్ జోన్‌లో ఉండేందుకే ప్రయత్నించండి. తప్పనిపరిస్థితుల్లో వర్షంలో డ్రైవ్ చేయాల్సి వస్తే ముందు ఉన్న వాహనాలకు, మీ బండికి డిస్టెన్స్ ఎక్కువగా ఉండేలా చూసుకోండి. ముఖ్యంగా ట్రక్కులు, లారీల వెనుక డ్రైవ్ చేసేప్పుడు వాటి టైర్ల నుంచి బురద చిమ్ముతూ ఉంటుంది. అందుకే వీలైనంత డిస్టెన్స్ మెయింటైన్ చేయండి.

# అసలు సిసలైన ప్రజాస్వామిక వాది రావి

## తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యుడు రావి

## సెప్టెంబర్ 7...రావి నారాయణరెడ్డి వర్థంతి



భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక జరిగిన మొట్టమొదటి లోక్‌సభ (1951–52) ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ అగ్రనేత జవహర్‌లాల్ నెహ్రూను మించిన మెజార్టీతో గెలుపొందిన వ్యక్తి ఒక తెలుగు వారు అనే విషయం చాలా మందికి తెలియదు. అంతేకాదు, దేశంలోనే ఆ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు పొందిన లోక్‌సభ అభ్యర్థిగా కూడా రికార్డు సృష్టించింది ఆ తెలుగు వ్యక్తే. ఆయనే తెలంగాణ సాయుధ పోరాట యోధుడుగా ప్రసిద్ధులైన రావినారాయణ రెడ్డి. హైదరాబాద్ రాష్ట్రంలోని నల్గొండ నియోజకవర్గం నుంచి పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) పార్టీ తరఫున నారాయణ రెడ్డి పోటీ చేసి ఆ ఘనతను సాధించారు.

నాడు హైదరాబాద్ రాష్ట్రంలో 17 ఏకసభ్య నియోజక వర్గాలు, నాలుగు ద్విసభ్య నియోజక వర్గాలు ఉండేవి.

ద్విసభ్య నియోజక వర్గాలకు ఇద్దరు చొప్పున సభ్యులు ప్రాతినిధ్యం వహించే పద్ధతి ఉండేది. నల్గొండ కూడా అప్పుడు ద్విసభ్య నియోజవర్గం గానే ఉండేది. అక్కడ రావినారాయణ రెడ్డితో పాటు పోటీ చేసిన, సుకం అచ్చాలు విజయం సాధించగా, ఇద్దరూ పీడీఎఫ్ అభ్యర్థులే కావడం విశేషం.

1952 మార్చి 27 పోలింగ్ జరగగా... రావి నారాయణ రెడ్డికి 3,09,162 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి పీ.భాస్కర్ రావు పై 2,22,280 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ కమ్‌జౌన్‌పూర్ (పశ్చిమ) ద్విసభ్య నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జవహర్ లాల్ నెహ్రూకు 2,33,571 ఓట్లు రావడం జరిగింది. తొలి లోక్‌సభ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక ఓట్లు పొందిన ఎంపీతో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని ఆ సందర్భంలో నిర్ణయించారు. నెహ్రూజీ కన్నా అధిక ఓట్లు సాధించిన రావి నారాయణరెడ్డి చేతులమీదుగా ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ప్రారంభమైంది. ఇది తెలుగు వారికి గర్వకారణమై మరచి పోలేని సంఘటనగా మిగిలి పోయింది.

ఆ ఎన్నికలలో భువన గిరి శాసనసభ స్థానం నుంచి కూడా నారాయణ రెడ్డి పోటీ చేసి విజయం సాధించడం మరో విశేషం. అయితే రావి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా కొనసాగారు. రావి నారాయణరెడ్డి, (జూన్ 5, 1908 – సెప్టెంబర్ 7, 1991) కమ్యూనిస్టు నాయకులు, తెలంగాణ పోరాటంలో ముఖ్యులు. ఆయన సంఘ సంస్కర్త.

ఆంధ్ర మహాసభ ప్రారంభించిన సాంస్కృతికోద్యమాన్ని క్రమంగా వామపక్ష సాయుధ పోరాటంగా పరివర్తన చేసిన గొప్ప నాయకులు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యునిగా కూడా ఆయనను పేర్కొంటారు. రావి... యాదాద్రి – భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లిలో 1908, జూన్ 5న భూస్వామ్య కుటుంబంలో జన్మించారు.

రెడ్డి హాస్టల్ విద్యార్థిగా ఉండగానే అప్పటి నిజాం కళాశాల విద్యార్థి అయిన బద్దం ఎల్లారెడ్డితో కలసి 1930 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో కాకినాడ వెళ్లి పాల్గొన్నారు. 1931లో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన కార్యదర్శి హెూదాలో హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభించారు రెండు వసతి గృహాలను నిర్వహించారు. 1930లో బ్రిటిష్ మహాత్మా గాంధీ అరెస్టుకు నిరసనగా హైదరాబాద్ లోని హస్మద్ గంజ్‌లో బహిరంగ సభలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యల్ని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. 1931లో దేవర కొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభలకు తన తోటి విద్యార్థులను పోగుచేసి హైదరాబాద్ నుంచి పాదయాత్రగా వెళ్లారు.

నిజామాంధ్ర మహాసభ లోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్యసమాజ్, హిందూ మహాసభలతో కలిసి పనిచేసిన కమ్యూనిస్టుగా ఆయన ఆచరణ విశిష్టమైనది. సిద్ధాంత పరంగా విభేదించే శక్తులతో ఐక్య సంఘటన ఏర్పరచి ఏకతాటిపై ఉద్యమాన్ని ఎలా నిర్మించవచ్చో తన ఆచరణ ద్వారా నిరూపించిన ప్రజాస్వామిక వాది రావి. 1938లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌ను స్థాపించిన వారిలో రావి ముఖ్యులు. నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై విధించిన నిషేధం ఎత్తేయాలని అక్టోబరు 24న తొలిబ్యాచ్ సభ్యులుగా సత్యాగ్రహం చేశారు.


ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజా పోరాటానికి మార్గ నిర్దేశం చేసిన జననేత ఆయన.

తెలంగాణ విమోచన తరువాత ఆయన సిపిఐ లో చాలాకాలం పనిచేశారు. రావి నారాయణరెడ్డి విశాలాంధ్ర కోసం చేసిన శ్రమ అనిర్వచనీయం. నిజాం ప్రభుత్వం మీద ఆయన చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయం. 1946–48 కాలంలో హైదరాబాదు సంస్థానంలో నిజాం పోలీసుల దాష్టీకాన్ని, మత దురహంకారులైన రజాకార్ల ఆగడాలనూ అరికట్టడ్డడానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటు చేసారు.

1941లో నల్లగొండ జిల్లా చిలుకూరులో జరిగిన 8వ నిజామాంధ్ర మహాసభకు, 1944లో భువనగిరిలో జరిగిన మహాసభకు ఆయనే అధ్యక్షత వహించారు. వితంతు వివాహాలు, అక్షరాస్యతా కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఆంధ్ర మహాసభను క్రియాశీల రాజకీయ సంస్థగా మలిచారు. భువనగిరి సమావేశాల్లోనే ఆంధ్ర మహాసభ అతివాద, మితవాద శిబిరాలుగా చీలి పోయింది. మహాత్మాగాంధీ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు తన భార్య సీతాదేవితో వెళ్ళి కలిసి తన భార్య ఒంటిపై ఉన్న నగలన్నింటినీ తీసి గాంధీ చేతిలో పెట్టి, హరిజన సేవక సంఘానికి ఇవ్వమని గాంధీజీని అభ్యర్థించిన దేశభక్తులు రావి.

దేశ స్వాతంత్ర్యానికి ముందు సాగిన సాయుధ పోరాటాన్ని వ్యూహాత్మకంగా సమర్థించిన రావి, 1947 తరువాతి కాలంలో పోరాటాన్ని కొనసాగించాలనే 'మెజారిటీ' నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తాను ఎన్నటికీ వీరతెలంగాణ వాదిగానే ఉంటానని చాటి చెప్పారు. గాంధేయవాది అయిన రావి తనకు సంక్రమించిన భూమిలో 20 ఎకరాలను మాత్రమే ఉంచుకుని 500 ఎకరాలను రైతు కూలీలకు పంచిపెట్టారు.

తాను మరణిస్తే తన భార్య వైధవ్య ప్రతీకలను ఆమోదించరాదని, కట్టూబొట్టులతో సలక్షణంగా ఉండాలని, ఆమె తన అభీష్టానుసారం జీవించవచ్చనీ,అలాగే తన అస్థికలను గంగానదిలో కలప వద్దని, పొలంలో చల్లితే చాలనీ వీలునామా రాసిన సామాజిక సంస్కర్త రావి, 1991, సెప్టెంబర్ 7 న తుదిశ్వాస విడిచారు.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

ప్రజా మంటలు
రచయితలకు మనవి

సామాజిక, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మక రచనలు ఆహ్వానిస్తున్నాం. జయంతి, వర్ధంతి ల రచనలకు పంపకండి. సామాజిక దృక్పథంతో, శాస్త్రీయ, తార్కిక దృష్టితో రాసిన రచనలకు ప్రాధాన్యత. మీ రచనలను వర్డ్ యూనీకోడ్, పేజ్ మేకర్ అను 7.0 ఫైల్‌లలో 350 నుండి 400 లపదాలకు మించకుండా ఈమైల్ : prajamantalu@gmail.com కు పంపండి.

ఎడిటర్.



జగిత్యాల లోని శాతవాహన యూ.పి.ఎస్. వాణీ నగర్ లో జరిగిన కృష్ణాష్టమి వేడుకలు. కృష్ణులు, గోపికల వేషధారణ లతో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు. ఉట్టికొట్టిన కృష్ణులు, ఆనందించిన పోషకులు, ఉపాధ్యాయ్ బృందం

# అంగన్వాడీ కేంద్రాలలో కృష్ణాష్టమి వేడుకలు



**గొల్లపల్లి సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ ఆత్మకూరు అంగన్వాడీ కేంద్రాలలో గోకులాష్టమి వేడుకలు నిర్వహించారు పిల్లలు గోపిక వేషధారణ కృష్ణుడు వేషధారణలు చేయడము పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలు, తల్లులు చక్కటి పోషణ మాస ఉత్సవంలో అంగన్వాడీ టీచర్స్ గృహాలను సందర్శించి తల్లి పాల ప్రాముఖ్యత మరియు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగిస్తూ పిల్లలకు అనుబంధాహారం ఇవ్వవలెనని మరియు మన ఇంటిలో తయారు చేసిన ఆహార పదార్థాలు తినిపించవలెనని దానితో పాటుగా తల్లిపాలు కొనసాగించవలెనని తన్నులకు గృహ సందర్శన ద్వారా అవగాహన కల్పించారు.



శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలో చిన్నారులకు తల్లిదండ్రులు చిన్ని కృష్ణుని వేషధారణలు చేసి ముచ్చట పడ్డారు. ప్రతి కృష్ణాష్టమికి చిన్నారులను కృష్ణుని వేషధారణలో చూడడం తల్లిదండ్రులకు ఎంతో ప్రీతిపాత్రమైనది. కృష్ణుని ఆహార్యాన్ని సేకరించి తల్లిదం డ్రులు తమ పిల్లలకు అలంక రింపజేసి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు.

# ప్రతిపక్షాలను గుక్కతిప్పుకోనివ్వని బిజేపి వ్యూహాలు



సిహెచ్ వి ప్రభాకర్ రావు,
సీనియర్ జర్నలిస్ట్, 93915 33339

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి, ప్రతిపక్షాలకు గుక్కతిప్పుకొని విధమైన కొత్త ఎత్తుగడలతో, ముందుకు పోతుంటే, ఇండియా కూతమిలోని పక్షాలు ఇంకా తమ సీట్ల పంపకం విషయంలో మీనా మేషాలు లెక్కిస్తున్నాయి. ప్రధాన ప్రచార మాధ్యమాలలో ఇండియా కూటమికి వ్యతిరేక వార్తలు కుప్పలు తెప్పలుగా వండి వడ్డిస్తుంటే, పూర్తిగా సామాజిక మాధ్యమలపై, యూట్యూబ్ చనల్లపై ఆధారపడి బిజేపి వ్యూహాలను తిప్పికొట్టాలనుకొంటున్న ప్రతిపక్షల వ్యూహం అంతగా ప్రజలలోకి వెళ్ళడం లేదు. ప్రచార మాధ్యమాల విషయం లోనే కాకుండా, బిజేపి వ్యూహాలను తిప్పికొట్టడంలో కూటమిలో కూడా అనైక్యత కనబడుతుంది.

ప్రధానంగా హిందుత్వ వాదన– సెక్యులర్ వాదనలో ఏవైపు ఎవరున్నారనే అంశలోనే అస్పష్టత ఉంది.

రాహుల్ గాంధీ, నితీశ్ కుమార్, మమతా బెనర్జీ, కేజ్రీవాల మాత్రమే దేశవ్యాప్తంగా ఎంతో కొంత పేరున్న నాయకులు. ఇక ప్రాంతీయ పార్టీల విషయంలో దక్షిణాన డిఎంకే నాయకులు, తమిళనాడు ముఖ్యమంత్రి ఏం కే స్టాలిన్ , మహారాష్ట్రలో శివసేన నాయకుడు ఉద్ధవ్ ఠాకరే, శరద్ పవార్ లను నమ్ముకొని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో 300 ల కనీస సంఖ్యను సాధించాలనే లక్ష్యంతో ఉన్నారు. రాహుల్ గాంధీ "భారత్ జోడో" ప్రభావం, తరువాత ఆయన పలుకుబడి ఎంతో కొంత పుంజుకొన్న మాట నిజమే అయినా, అదొక్కటే కాంగ్రెస్ విజయానికి సరిపోదు. మళ్ళీ అక్టోబర్ 2 నుండి రాహుల్ గాంధీ పశ్చిమాన సమర్మతి ఆశ్రమం నుండి తూర్పున మణిపూర్, నాగాలాండ్ ల వరకు రెండవ దశ పాద యాత్ర చేపట్ట నున్నారు. దీనితో కాంగ్రెస్ విజయావకాశాలు మరింతగా పెరగుతాయని భావిస్తున్నారు.



**అన్నిటికన్నా ఉత్తరప్రదేశ్ సీట్లే ముఖ్యం**

కేజ్రీవాల తో పంజాబ్, ఢిల్లీలో తకరార్. గుజరాత్, మధ్యప్రదేశలలో ఆయన ప్రభావం కొంత ఉండవచ్చు. ఇక కేంద్రంలో ఏ పార్టీ అయినా అధికారంలోకి రావాలంటే, ఉత్తర ప్రదేశ్ లోని 80 స్థానాలు ఎంతో ముఖ్యమైనవి. అక్కడి రాజకీయాలు కులాలు, మతాలు, గ్యాంగ్ లీడర్ల మధ్య విడిపోయి ఉ న్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడ కాంగ్రెస్ పాత్ర నామమాత్రంగా నే ఉంది. 50 శాతం సీట్లు మహిళలకే అన్న ప్రియాంక గాంధీ ప్రచారం కూడా పని చేయలేదు.

ఇక మిగిలిన సమాజ వాడి పార్టీ, బహుజన సామజ పార్టీలు ఎప్పుడు ఎడ మొఖం పెడ ముఖం లానే ఉన్నాయి. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పని పోటీ చేసినా, బిఎస్పి మాత్రమే పది స్థానాలలో గెలుపొందగలిగింది. సమాజ వాడి పార్టీ ఘోరంగా నష్టపోయింది. అంటే బిఎస్పి వోటర్లు తమ ఓటును సమాజ వాది పార్టీకి వేయలేదు.

మరో తీరుగా చెప్పాలంటే, బిఎస్పి కి ఉ న్న దళిత ఓటర్లు ఎస్పీ వైపు మళ్లించడంలో బిఎస్పి విఫలం ఏఈనది. అందుకే శాసన సభలో విడివిడిగా పోటీచేశాయి. ఇది ఎస్పీ విజయావకాశాలను దెబ్బతీసాయనే విషయం స్పష్టం అయింది. ఈ సారి కూడా ఈడీ, సిబిఐ లకు వేరిసిన మాయావతి గోడమీడి పిల్లిలా ఉన్నారు. ఉత్తరప్రదేశ్ లో చాతుర్ముఖ పోటీ జరిగితే బిజేపి లాభపడుతుంది. దీనికి తోడుగా ఏం ఐ ఏం ఉందనే ఉంది. మాయావతి తురాఫ్ ముక్కలా ఎవరికి ఉపయోగపడుతుందో కాలమే నిర్ణయించాలి

గత అనుభవాలను పూర్తిగా మరిచిపోయి, ఉత్తర ప్రదేశ్ తరువాత అత్యధిక పార్లమెంట్ సీట్లున్న బీహార్, మహారాష్ట్ర ల పరిస్థితి అందుకు భిన్నంగా ఏమీలేదు. బలమైన మహావికాశ్ అఘాడయి చీలికలు పేలికలై, పూర్తిగా సానుభూతిపై ఆధారపడి ఉంది. శారద పవార్ ఎంతో బలమైన, తెలివైన చాణక్యుడు అని భావించిన ప్రతిపక్షాలకు, ఆయన తమ్ముని కొడుకు అజిత్ పవార్ బిజేపి పంచన చేరడం, అజిత్ తో శరద్ పవార్ నిరంతరం కలుస్తూ ఉండడం ప్రజలలో అనకేక సందేహాలకు ఊతం ఇస్తుంది. ఇక బీహార్ లో ఆర్జేడి, జెడియు లతో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, అక్కడ కూడా అనుకొన్నంత ప్రశాంతంగా లేదు.

(మిగతా భాగం రేపటి సంచికలో)

# రిమ్స్ నిండా నిర్లక్ష్యం!

ఆదిలాబాద్ :సొంత దవాఖానాలకు ప్రాధాన్యమిస్తూ రిమ్స్‌కు చికిత్స నిమిత్తం వచ్చే నిరుపేద రోగుల పట్ల వారు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరి ఆ సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తోంది. ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విధులు నిర్వహించాల్సిన వైద్యులు ఒంటి గంట అనంతరం ఆసుపత్రిలో కనబడకుండా పోతున్నారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే వైద్యులు అందుబాటులో లేకపోవటం రోగులకు ప్రాణసంకటంగా మారుతోంది. మధ్యాహ్నం అనంతరం ఆసుపత్రిలోని అన్ని వార్డులకు కేవలం హౌస్ సర్జన్లు(జూనియర్ వైద్యులు) మాత్రమే పెద్ద దిక్కు అవుతున్నారు. అత్యవసరమైనా తరచూ పలు శస్త్ర చికిత్సల ను వాయిదా వేస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ఏదో ఒక సాంకేతిక కార ణం చెప్పి చేతులెత్తేస్తున్నారు. కొన్ని యంత్రాలు ఏళ్ల తరబడి మూలనపడి ఉండటంతో నిర్ధారణ ఫలితాల కోసం రోజుల తరబడి ఎదు రు చూడాల్సి వస్తోంది. జైనథ్ మండలం దీపాయిగూడకు చెందిన యువకుడు వినోద్ ఈ నెల 16న కిడ్నీ సమస్యతో రిమ్స్‌లో చేరాడు. చికిత్స పొందుతూ 17న మధ్యాహ్నం వరకు బాగానే ఉన్నా తర్వాత వాంతులు చేసుకొని అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. సహాయకురాలిగా ఉన్న తల్లి సునీత స్టాఫ్‌నర్సు వద్దకు వెళ్లి విషయం వివరించింది. ఆ సమయంలో ఆ వార్డులో ఉండాల్సిన వైద్యులెవరూ అందుబాటులో లేరు. స్టాఫ్‌నర్సు ఆ వైద్యులను సంప్రదించటానికి ప్రయత్నించినా వారు అందుబాటులోకి రాలేదు. బాధితుడిని ఎంఐసీయూ వార్డుకు తరలించేలోపు దాదాపు ఒక గంట సమయం గడిచిపోయింది. అప్పటికే ఆ యువకుడు మృతి చెందాడు. ఇటీవలి కాలంలో పలువురు మహిళలు గర్భసంచి ఇబ్బందులతో బాధపడుతున్నారు. ఆర్థిక స్తోమత ఉన్న వారు ప్రైవేటు ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు చేయించుకుంటు



న్నారు. నిరుపేద బాధితులు మాత్రం రిమ్స్ చుట్టూ తిరుగుతూ ఇబ్బం దుల పాలవుతున్నారు. వీరికి శస్త్ర చికిత్సలను వైద్యులు రోజుల తరబడి వాయిదా వేస్తున్నారు. బేల మండలం సాంగిడి, సయిద్‌పూర్‌కు చెంది న ఇద్దరు మహిళలు 20 రోజుల కిందట ఇదే సమస్యతో రిమ్స్‌లో చేరారు. వారికి శస్త్ర చికిత్స చేయాల్సి ఉంటుందని, నమూనాలను నిర్ధారణ పరీక్షలకు పంపించారు. అనంతరం వారిని ఇంటికి పంపించేశారు. సేకరించిన నమూనాల ఫలితాలు వచ్చాక పిలిపిస్తామని చెప్పి పంపించేశారు. ఇది రిమ్స్‌లోని 'టిష్యూ ప్రాసెసింగ్' యంత్రం. అయిదేళ్లుగా పాడై మూలన పడి ఉంది. కడుపులో, ఇతర చోట్ల గడ్డలు ఉంటే నమూనాలను ఈ యంత్రంలో పరీక్షించి క్యాన్సర్ ఉ ందా లేదా అనేది నిర్ధారిస్తారు. రెండు, మూడు గంటల్లోనే ఫలితం వస్తుంది. ఈ యంత్రం మూలన పడి ఉండటంతో సాంకేతిక సిబ్బంది ఒక్కో నమూనాకు నిర్ధారణ పరీక్ష చేసి ఫలితం రాబట్టడానికి దాదాపు 12 గంటల సమయం పడుతోంది.

# మద్యం అక్రమ విక్రయాలకు అడ్డేది

బాపట్ల,: ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం జిల్లాలో ఏరులై పారుతోంది. దీన్ని అరికట్టాల్సిన అధికారులు నామమాత్రపు దాడులతో సరిపెడు తున్నారు. కొంతమంది అధికారులు అక్రమార్కుల నుంచి నెలవారీ మామూళ్లు తీసుకుంటూ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యాన్ని కొందరు సిబ్బందితో విక్రయించి సొమ్ము చేసు కుంటున్నారు. గోవా, పాండిచ్చేరి, తెలంగాణ నుంచి అక్రమంగా మద్యం తెచ్చి విక్రయిస్తూ భారీగా అక్రమార్జనకు పాల్పడుతున్నారు. సూర్యలంక వాయుసేన కేంద్రం నుంచి తక్కువ ధరకు మద్యం తెచ్చి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. బాపట్ల పట్టణం లో గతడిసెంబరులో ఓ రక్షణ శాఖ ఉద్యోగి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని సెబ్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. రక్షణశాఖ క్యాంటీన్ నుంచి తెచ్చి విక్రయించటానికి నిల్వ ఉంచిన 26 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న వాడరేవు రోడ్డులో రెండో పట్టణ పోలీసులు తనిఖీలు చేస్తున్న సమయంలో స్థానిక గ్యాస్‌గో దాం సమీపంలో ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి 58 మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల ఒకటిన చీరాల మండలం బుర్లవారిపాలెం అడ్డరోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తి నుంచి 40 గోవా మద్యం సీసాలను ఈపురుపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నా రు. ఇటీవల కారులో పాండిచ్చేరి నుంచి తీసుకొ స్తున్న మద్యంను పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెం వద్ద సెబ్ పోలీసులు 71 సీసాలను పట్టుకుని ఒకర్ని అదుపులోకి తీసుకు న్నారు. మరోకరు పరారిలో ఉన్నారు. జిల్లాలో ప్రధానంగా చీరాల, బాపట్ల తీరప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతోంది. వారాంతపు రోజుల్లో ఇతర ప్రాంతాల నుంచి పర్యాటకులు ఎక్కువగా ఇక్కడకు వచ్చి సేదదీరుతు న్నారు. దీన్ని అక్రమార్కులు ఆసరాగా తీసుకొని గోవా, కర్ణాటక



ఇతర ప్రాంతాల నుంచి మద్యంను గుట్టుగా తీసుకొచ్చి విక్రయాలు సాగించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ఎక్కడపడితే అక్కడ ఇతర రాష్ట్రాలకుచెందిన మద్యం విచ్చలవిడిగా దొరుకుతోంది. చిన్నబడ్డీ బం కుల్లో కూడా వీటిని విక్రయించడం వల్ల గొలుసు దుకాణాల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే చిరుద్యో గులు ఎక్కువ మొత్తంలో వీటిని బయటకు తరలించి సొమ్ము చేసుకుం టున్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా ర్టూరు మండలం బలరాం కాలనీలో దాదాపు 139 సీసాల మద్యంను స్వాధీనం చేసుకుని వారిని ప్రశ్నించగా ప్రభుత్వ మద్యం దుకాణంలో పనిచేస్తే వ్యక్తి నిల్వచే యమన్నాడని చెప్పడం గమనార్హం. దీనికితోడు ఇక్కడ విక్రయించే మద్యం కన్నా ఇతర ప్రాంతాల్లో నా ణ్యమైనది తక్కువ ధరకు రావడంతో ఆ వైపుగా మందుబాబులు దృష్టి సారిస్తున్నా రు. అందుకే ఇతర ప్రాంతాలకు చెందిన మద్యం విక్రయాలు ఇక్కడ ఊపందుకున్నాయి. అందుకే అక్రమార్కులు ఇతర రాష్ట్రాల నుంచి మద్యాన్ని వివిధ మార్గాల ద్వారా జిల్లాకు తరలిస్తున్నారు. దీన్ని అరికట్టాల్సిన సెబ్ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవరించడమే కాకుండా అక్రమార్కులకు వెన్నుదన్నుగా ఉంటున్నారు. ఇలా వ్యాపారాలు చేసే వారిని గుర్తించి తొలుత దాడులు చేయడం, తర్వాత నెలవారీ మాముళ్లు తీసుకుంటూ వారిని మరింత ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలున్నాయి.

# నిబంధనలు బేఖాతర్-యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు?



మునుగోడు,:మునుగోడులో నిబంధలకు పాతర వేస్తున్నారు. అనుమతి లేకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత శాఖాదికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. వ్యవసాయ భూముల్లో కొందరు వ్యాపార సముదాయాల కోసం అక్రమంగా నిర్మాణాలు సాగిస్తున్నారు. పభుత్వ నిబంధనలను గాలికి వదిలేసి అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా చేపడుతున్నా సంబంధిత శా ఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రధాన రహదారు ల వెంట సాగు భూముల్లో అనుమతులు లేకుండానే అక్ర మార్కులు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపిస్తున్నారు. దీనికి మునుగోడులో అక్రమ నిర్మాణాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. మునుగోడులోని భూముల ధరలకు ఇటీవల రెక్కలు వచ్చాయి. ప్లాట్లు ఒక గజానికి ప్రధాన కూడలి స్థలాల్లో రూ.20వేలు, నివాసాలకు దూరంగా, లోపటికి ఉన్న స్థలాలకు రూ.5 వేల లోపు పలుకుతుంది. ఇటీవల ఒక్కసారిగా భూముల ధరలు 5 నుంచి 10 రెట్లు అమాంతం పెరిగింది. భూములకు డిమాండ్ పెరగడంతో వ్యాపారులు మా ర్కెట్ ధరలకు అనుగుణంగా తక్కువ ధరకు వచ్చే సాగు భూములపై దృష్టి సారించారు. దీంతో వ్య వసాయానికి సంబంధించిన ప్రైవేటు భూములతో పాటు ప్రభుత్వ భూములను సైతం వదిలి పెట్టకుండా క్రయ విక్రయాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపార సముదాయాలను అక్రమంగా నిర్మిస్తున్నారని పలువు రు ఆరోపిస్తున్నారు. ఈ పనులు రా త్రివేళల్లో చకచక సాగుతున్నాయని పేర్కొంటున్నారు. ప్రధాన రహదారుల నుంచి వివిధ స్థాయిల అధికారులు ప్రతినిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ అక్రమ నిర్మాణ పనులను కనీసం కన్నెత్తి చూడకపో వటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నా యి. ఈ అక్రమ పనులతో కోట్లాది రూపాయల స్వప్రయోజనాలు పొందుతున్న అక్రమార్కులతో అధికారులు చేతులు కలిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణ పనులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఏ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాల న్నా అందుకు సంబంధించి అధికారుల నుంచి అనుమతులు తీసుకో వాలి. వ్యవసాయ భూముల్లో నిర్మాణాలు చేయాలంటే ని బంధనల ప్రకారంముందుగా ఆ భూములను వ్యవసాయేతర భూములుగా మార్పు చేయాల్సి ఉంటుంది. అందుకు రెవెన్యూ అధికారుల ద్వారా నాలా అనుమతులు పొందాలి. ప్రభుత్వ భూ ముల్లో మాత్రం నిర్మాణా లకు ఎలాంటి అనుమతులు లేవని నిబంధనలు ఉన్నాయి. అందుకు విరుద్ధం గా వ్యవహరించే వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయి.

# భూసారం.. నిర్ధారణలో నిస్సారం



నరసరావుపేట : వరుసగా పంటలు సాగు చేసే క్రమంలో రసాయన ఎరువులు వాడకం వల్ల నేలలో కొన్ని మార్పులు చోటుచేసుకుంటాయి. భూమిలో మూలకాలు ఎంత మేరకు ప్రభావితం అవుతున్నాయి. ఏ పోషకాలు క్షీణించి ఏమి లోపించాయనే అంశాలు భూసార పరీక్షల ద్వారా తెలుస్తాయి. దీని ఆధారంగానే ఏ పంటలు వేసుకోవాలో కూడా నిర్ణయించుకోవచ్చు. ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్ పరిమాణాల్లో మార్పులను గ్రహించవచ్చు. ఇంతటి కీలకమైన పరీక్షలు మూడేళ్లుగా చేయకపోవడంతో భూమిలో పోషకాలకు సంబంధించి రైతులకు సమాచారం తెలియడం లేదు. సూక్ష్మపోషకాల లోపంతో పంట దిగుబడులపై ప్రభావం పడుతోంది. పంటలు వేయడానికి ముందుగా భూసారం పరిస్థితిని తెలుసుకోవడం అత్యంత అవసరం. భూమి ఆరోగ్యాన్ని సూచించే పరీక్షలు క్రమంగా చేయించుకోవాలి. వేసవి కాలంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టి.. ఖరీఫ్ సీజన్ మొదలయ్యే సమయానికి రైతులకు ఫలితాలు అందించాలి. గత మూడేళ్లుగా భూసార పరీక్షలపై వ్యవసాయ శాఖ శీతకన్ను వేసింది. ప్రస్తుతం రబీ పంటలు కూడా చేతికందే సమయం ఆసన్నమైంది. రెండు నెలలపాటు వేసవిలో పొలాలు ఖాళీగా ఉంటాయి. దీంతో భూసార పరీక్షలు చేయించడానికి అనువైన సమయమిది. భూసార ప్రయోగశాలల్లో యంత్రాలు, పనిముట్లు ఉపయోగంలో ఉ ంచటం.. మట్టి నమూనాలు సేకరణ, తరలింపు, పరీక్షిం చడం.. ఫలితాలను రైతులకు చేర్చటానికి అవసరమైన ముందస్తు కార్యా చరణ సిద్ధం కాలేదు. నేలలోని మూలకాల తీరుతెన్నులను, భూమి ఆరోగ్యాన్ని నిర్ధారించుకుని.. అవసరమైన పోషకాలను అందజేయడానికి భూసార పరీక్షలు అవసరం. ప్రతి మూడేళ్లకొకసారి ఈ పరీక్షలు తప్పనిస రిగా చేయించాలి. వరుసగా పంటలు సాగు చేస్తున్నందున మూలకాల స్థితిలో మార్పులు చోటుచేసుకుంటాయి. 2020 నుంచి భూసార పరీక్షలు మరుగున పడ్డాయి. పలు కారణాలతో ప్రభుత్వం దీనిని ప్రాధాన్యం తగ్గిస్తోంది. చాలాచోట్ల పరీక్షలకు ఉపయోగించే యంత్ర పరికరాలు మరమ్మతుకు గురయ్యాయి. వీటిని బాగు చేయించుకుంటేనే పరీక్షలు జరపడానికి వీలవుతుంది. గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో 80వేల వరకు నమూనాలు సేకరించి విశ్లేషించి రైతులకు ఫలితాలు అందించేవారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వాణిజ్య పంటల సాగుతో రసాయ నిక ఎరువులు వాడకం ఇటీవల గణనీయంగా పెరిగింది. దీనివల్ల భూమి భౌతిక స్థితిలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నేలతో సేంద్రియ కర్బనం తగ్గిపోవడంతో గుల్లబారే లక్షణాన్ని క్రమంగా కోల్పోయి గట్టి పడుతోంది. డెల్టా ప్రాంతంలోని మాగాణి భూముల్లో కూడా ఇటీవల కాలంలో ఈ సమస్య తీవ్రమైంది. ఎరువుల ధరలు పెరగడంతో యూరియా ను విచ్చలవిడిగా వాడటం వల్ల చీడపీడలకు అస్కారం పెరుగుతోంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితులన్నీ తొలగిపోవాలంటే తక్షణమే భూసార పరీక్షలు చేయించుకుని ఫలితాలకు అనుగుణంగా ఎరువులు చల్లుకోవాల్సిన అవసరం ఉందని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.





టీచర్స్ డే సందర్భంగా వనిత క్లబ్ గెలాక్సీ ఆద్వర్యంలో సభ్యులుగా ఉన్న ఉపాధ్యాయులకు సన్మానం. పాల్గొన్న ఎర్రం పద్మజ, ఎల్లాం రాజ్యలక్ష్మి, వోరుగంటి శైలజ, పుసునాల శ్రీవల్లి, గడ్డం అనూష, బీరవెల్లి ఉమారాణి, పుల్లూరు కళావతి, మర్యాల ప్రసన్నలక్ష్మి, ఆకుల కల్పన, జ్యోతిశ్రీ. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ తోడుపునూరి కవిత, ట్రెజరర్ వంగపల్లి వనిత, బోర్డ్ మెంబర్స్ అయినా గందే సుచిత్ర పుసునాల శ్రీవల్లి బొందుగుల భవాని, గాదె పావని పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన యువకులు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
మున్సిపల్ 48 వార్డు తారకరామ నగర్ కు చెందిన యువకులు బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా యువకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఎం కెసిఆర్ ప్రజా వ్యతిరేక పనులను ఎండగట్టాలని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. యువకులు పార్టీకి వెన్నుముక అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కళ్ళే పల్లి దుర్గయ్య, సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దయాల శంకర్, పులి రాము, హబీబ్, తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కే. విద్యా సాగర్ రావుబీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్



**కోరుట్ల సెప్టెంబర్ 06 (ప్రజా మంటలు):**
కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో 8 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అన్నం అనిల్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమిది పవన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా మాల్లాపూర్ ఎస్టి మినీ బాలికల గురుకుల పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న గోపికల రూపంలో బాలికలు, ఉట్టి కొట్టడానికి వచ్చిన చిన్ని(మినీ) కృష్ణుడు.

# ధర్మపురిలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**ధర్మపురి సెప్టెంబర్ 06 (ప్రజా మంటలు) :**
సనాతత సాంప్రదాయాల సిరియైన ధర్మపురి క్షేత్రంలో శ్రీకృష్ణ జయంతి ఉత్సవ వేడుకలు స్మార్త సంప్రదాయం రీతిలో ఘనంగా జరిగాయి. జగద్రక్షకుడైన శ్రీకృష్ణునికి స్వాగతోపచారాలు చేయడం తొమ్మిది రోజుల వేడుకలుగా ఆచరించడం పరిపాటి. శ్రీకృష్ణ భగవానుడు ద్వాపర కలియుగ సంధికాలంలో శ్రావణమాసం బహుళ పక్షంలో రోహిణీ నక్షత్రంతో కూడిన అష్టమినాడు రెండు యామముల రాత్రి సమయాన కంసుని కారాగారంలో దేవకికి 8వ గర్భంగా మేనమామ గండాన జన్మించాడు. యోగీశ్వరుడు, రాజకీయ దురంధరుడు, పరమాత్ముడు, గీతా ప్రవక్త శ్రీకృష్ణునికి శ్రావణ కృష్ణ పక్ష ప్రతిపద నుండి గర్భ నవరాత్రులు నిర్వహించడం కొన్న చోట్ల పరిపాటిగా మారింది. ధర్మపురి క్షేత్రంలో శతాబ్దాల కాలం నుండే పణతుల అన్నదాన సత్రం నిర్వ హించ బడుతున్నది. క్రీ.శ. 1350 ప్రాంతంలో రామ గిరి దుర్గాధిపతి గురజాల ముప్ప భూపతి మంత్రి కేసన ధర్మపురిలో అన్నసత్రం ప్రారంభించారని మడికి సింగన పద్మపురాణం 10 అశ్వాసం 40వ పద్యం ద్వారా తెలుస్తున్నది. ఇది బ్రాహ్మణ అన్న సత్రం. సత్రం యజమానియైన పణతుల నారాయణ క్రీ.శ. 1808 లో నేటి ఉగ్ర నరసింహాలయ నిర్మాణం గావించారు. పణతుల వారి సత్రం గత కాలంలో వేద, వేదాంగాగమాది శాస్త్రాలు, సంస్కృతాధ్యయనాలు చేసేందుకు ధర్మపురిలో ఉన్న, సంచారార్థం విచ్చేసిన విప్రులకు కొందరికి వసతి, అందరికీ రెండు పూటలా భోజన సౌకర్యాలు కల్పిస్తూ వచ్చింది. పణతుల వంశకుల ఆధ్వర్యంలో, అన్నదమ్ముల వంతుల వారిగా, నేటికి అన్నసత్రం కొనసాగుతూ, ఉచిత రీతిన విప్రులకు భోజనం పెడుతున్నారు. ఈ సత్రంలో శ్రీకృష్ణ గర్భ నవరాత్రి నిర్వహణ నేటికీ కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో పణతుల పణతుల గోపీనాథ శర్మ గృహంలో, వెంకట రమణ శర్మ, , శంకర శర్మ, గుండయ్య శర్మ, దీక్షిత్ మార్గదర్శకత్వంలో, పాడ్యమి నుండి వారం రోజులుగా నిర్వహించిన నవరాత్రి వేడుకలకు వేద పండితుల మంత్ర జాగరణతో ముగింపు, కృష్ణ జన్మాష్టమి సంబంధ ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవస్థానంలో కృష్ణాష్టమి ఏర్పాట్లు: ధర్మపురి క్షేత్రంలోని దేవస్థానంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైష్ణవ సాంప్రదాయం ప్రకారం గురువారం నిర్వహించేందుకు ఏర్పాట్లు గావిస్తున్నారు. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం అష్టమితో కూడిన రోహిణి నక్షత్రయుక్త గురువారం కృష్ణాష్టమి పర్వదిన సందర్భంగా గోపాలునికి షోడశోపచార పూజలు, అభిషేకాలు, ధూపదీప నివేదనాదులు, నక్షత్ర, కుంభాది హారతులతో కూడిన ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించ నున్నారు. అలాగే శ్రీకృష్ణుని జన్మదినానంతర వేడుకలలో భాగంగా, వైష్ణవ సాంప్రదాయ రీతిలో శుక్ర వారం సాయంత్రం ఉట్ల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈఓ శ్రీనివాస్ దర్శకత్వంలో అభివృద్ధి కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది ఇసుక స్థంభం వద్ద ఆదివారం సాయంత్రం దేవస్థానం ఆధ్వర్యంలో పాలు, పెరుగు, పండ్లు, కాయలు, మొక్కజొన్న కంకులను ఉట్లలో ఉంచి, ఉట్లను ప్రాచీన ఆచారం ప్రకారం కొట్టి పండగ జరిపేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు.

# హెచ్టి టవర్ కూలిపోయే ప్రమాదం

## - వేములవాడ, కోరుట్ల లకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఎస్ఈ సత్యనారాయణ

**జగిత్యాల సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
ఈ సీజన్లో కురుస్తున్న భారీ వర్షాలకు సాతారం గ్రామ శివారులో వాగు ప్రవాహం ఉధృతికి ఒడ్డు కోతకు గురై, పక్కన ఉన్న ఈహెచ్టీ టవర్ కూలిపోయే ప్రమాదంలో చిక్కుకుందని, దానివల్ల కోరుట్ల, వేములవాడ నియోజకవర్గాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జగిత్యాల జిల్లా ఎస్ఈ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే ఈ రెండు నియోజక వర్గాల పరిధిలోని మూడు 132కెవి సబ్స్టేషన్లకు రామగుండం నుండి 132కెవి ధర్మారం(పెద్దపల్లి) – గోధూర్ మరియు 132కెవి జగిత్యాల – కోరుట్ల ఫీడర్ల ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతుంది. ఈ రెండు లైన్లు డబుల్ సర్క్యూట్ గల ఈ టవర్ నెంబర్ – 273 పైననే ఉన్నవి. ఈ టవర్ వరద ప్రవాహం ఉద్రుతికి నేల భారీగా కోతకు గురై, బేస్మెంట్ పైకి తేలి, కూలిపోయే దశలో ఉన్నది. దీని స్థానంలో కొత్త టవరు నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన ట్రాన్స్కో అధికారులు నెలరోజుల్లో పూర్తి చేశారు. దానిపై నున్న బాహుబలి కండక్టర్ ను మార్చే క్రమంలో మూడు132కేవి సబ్ స్టేషన్లు కోరుట్ల, గోదూరు, కథలాపూర్ పరిధిలో సుమారు 44 వరకు 33/11 సబ్స్టేషన్లకు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వర్షాల వల్ల రైతులు పంటల కొరకు వినియోగం భారీగా తగ్గిన ప్రస్తుత సమయం అనువైనదిగా భావించి పునర్నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా పోచంపాడు నుండి



విద్యుత్ సరఫరా కొరకు తాత్కాలిక ఏర్పాట్లు చేయడం జరిగింది. రాబోయే రెండు మూడు రోజుల్లో సరఫరాలో కొద్దిగా అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉన్నది. అయినా కూడా ఎలాంటి లోటు కలుగకుండా పోచంపాడు నుండి విద్యుత్ సరఫరాకు పూర్తి ముందస్తు ఏర్పాట్లు చేశామని, కావున ఈ ఆపత్కాల సమయంలో రైతులు, వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించగలరని కోరనైనది.

# మీ ఆశీర్వాదమే నా బలం

## - ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్





**ఎల్కతుర్తి సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్న సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ఎంపీపీ మేకల స్వప్న హాజరయ్యారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడాలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం బైక్ ర్యాలీగా జిలుగుల గ్రామానికి వచ్చి తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ అనంతరం మైనారిటీ భవనానికి భూమి పూజ చేశారు అనంతరం జగన్నాధపురం గ్రామంలో హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు ఈ సందర్భంగా వినోద్ కుమార్ గారు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ%శీ% అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది సతీష్ కుమార్ అనునిత్యం ప్రజల మధ్యన ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాడుతున్నారు రాబోవు ఎలక్షన్ లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా తెలిపారు అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ.... నాకు మీరు ఇచ్చిన రెండు పర్యాయాలు 2014, 2018 ఎలక్షన్లలో భారీ మెజార్టీతో నన్ను గెలిపించి నన్ను ఆశీర్వదించారు. నేను హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాను. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు కృషి చేశాను. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారు మళ్లీ నాకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, జగన్నాధపురం సర్పంచ్ భాగ్య సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, మాజీ ఎంపీపీ మహిళ అధ్యక్షురాలు మేకల కోమల, మాజీ జెడ్పిటిసి శ్రీపతి రమ గౌడ్, మాజీ ఎంపీపీ తంగెడ శాలిని మహేందర్, రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్, బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, మండల యూత్ కన్వీనర్ మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గోలి అఖిల్ పటేల్, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్, జాగృతి అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతూరి శంకర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మదర్, కార్యదర్శి జడ్సన్, ఒడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, గుండా ప్రతాప్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, దేవేందర్రావు, సురేష్ రెడ్డి, సాంబమూర్తి భాస్కర్ రావు, జంగం రాజు, సాతూరి చంద్రమౌళి, వెంకన్న, రాజేశ్వరరావు, సమ్మయ్య, సూరయ్య, శివాజీ, బాబు, కొమురయ్య, రాజు, యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, ఈరా కమలాకర్, అంబాల రాజ్ కుమార్, సునీల్, సాంబ రాజు, రజనీకాంత్, గణేష్ స్వామి, అనిల్, శివ, ప్రవీణ్, నవీన్, సురేష్, కార్తీక్, ప్రహల్లాద్, శివకుమార్, రవీందర్, భాస్కర్, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల రక్షణకు మున్సిపల్ కమిషనర్ సూచనలు

**జగిత్యాల సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
పట్టణములో వర్షాల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పారకుండా, దోమల ద్వారా వ్యాప్తి చెందే చికెన్ గున్యా, మలేరియా మరియు కలుషిత నీటి ద్వారా ప్రబలు వ్యాధుల బారిన పడకుండా పలు జాగ్రత్తలు సూచించారు. వర్షం పడే సమయములలో చెరువులు, కుంటలు, వాగులు మరియు పెద్ద నాళాలలో నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న సమయములో చిన్న పిల్లలను వారి యొక్క తల్లితండ్రులు సెలవుల సమయములలో మరియు ఇతర రోజులలో అటు వైపు వెళ్ళకుండా చూసుకోనుట, చెరువులు, కుంటలు, వాగులలో జాలరులు చేపలు పట్టడానికి వెళ్ళరాదు మరియు చిన్న పిల్లలు, వృద్దులు మరియు ప్రజలు ఎవరు కూడా అట్టి ప్రదేశములకు వెళ్ళారాదు, దోమలు వృద్ధి చెందకుండ ఇంటి పరిసరములలో నీరు నిలవకుండా చూసుకోవడముతో పాటు దోమలు వృద్ధి చెందు రిఫ్రిజిరేటర్లు, కూలర్లు, పాత డ్రమ్ములు, టైర్లు, కొబ్బరి చిప్పలు మొదలగు వాటిలో నీరు తొలగించుట, దోమ తెరలు వాడుట, క్లోరినేషన్ చేసిన నీటిని, కాచి చల్లార్చిన నీటిని త్రాగుట, ప్రతి ఒక్కరు తమ ఇంటి పై నున్న ఓవర్ హెడ్ ట్యాంకులను తరచు శుభ్రపరచుట మరియు ట్యాంకు కప్పులు ముసి ఉండే విధముగా చర్యలు చేపట్టుట, చేతులు తరచు సబ్బుతో శుభ్రపరచుకోనుట, మనం తీసుకొనే ఆహారముపై కీటకాలు దరి చేరకుండా చూసుకుంటూ, పరిశుభ్రమైన మరియు తాజాగా వండిన వేడి ఆహారము తీసుకొనుట, కావున ప్రజలందరు అధిక వర్షాల పట్ల అప్రమత్తముగా ఉండలాని, పై సూచనలు పాటిస్తూ సీజనల్ వ్యాదుల బారిన పడకుండా మరియు ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ పాఠశాలలో కరస్పాండెంట్ పుస్కూరి కార్తిక్ రావు ఆధ్వర్యంలో కృష్ణాష్ఠమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా విద్యార్థిని విద్యార్థులు శ్రీ క్రిష్ణుని, గోపిక వేషధారణలో అందరిని ఆకర్షించారు. ఉట్టి కోట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ... దుష్ట శిక్షణ శిష్ఠ రక్షణ కోసం ఈ భూమి మీద అవతరించిన అవతార పురుషుడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయిని ఉపాద్యాయులు, విద్యార్థని విద్యార్దులు పాల్గొన్నారు.

## ది లీడ్ ఎస్ఆర్కే పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 06 (ప్రజామంటలు)**
'ది లీడ్ ఎస్ ఆర్కే' పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను బుధవారం పాఠశాల యాజమాన్యం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ"శ్రీ%. విద్యార్థులు చదువుతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోకుండా ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులందరూ రాధాకృష్ణ వేషధారణలో కళకళలాడుతూ కార్యక్రమానికి వన్నె తెచ్చారు. విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంతో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణ 32 వార్డు భీష్మ నగర్ కి చెందిన కొండ్ర విద్య సాగర్ ఇటీవల చేపల వేటకు వెళ్లి తిప్పన్నపెట్ మొండికట్ట గచ్చుమాట్ వాగులో పడి గల్లంతు కాగా ఈరోజు సంఘటన స్థలాన్ని పరిశీలించి, అధికారులతో మాట్లాడి, వివరాలు తెలుసుకొని గాలింపు చర్యల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. వెంట కౌన్సిలర్ కోరే గంగమల్లు పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వొల్లం మల్లేశం, నాయకులు శ్రీనివాసరావు, అజిత్ రావు, పంచ అంజయ్య, గంగపుత్ర సంఘం అధ్యక్షులు కొండ్ర శంకర్ ఉపాధ్యక్షుడు సిరికొండ రాజేందర్ (చిన్న) కండ్లపెల్లి శ్రీనివాస్ గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఆజాద్ కి అమృత్ మహోత్సవ్ ముగింపులో పాల్గొన్న బొమ్మ శ్రీరామ్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
ఆజాద్ కి అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో నామట్టి - నాదేశంలో భాగంగా రంగయ్యపల్లి గ్రామంలో హనుమాన్ దేవస్థానంలో పూజలు నిర్వహించి మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ అధ్యక్షులు సింగం రాజేందర్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుండి మట్టి స్వీకరించారు. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ప్రజలతో మమేకమై స్వాతంత్ర్యం కోసం, తెలంగాణ విమోచనం కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, ప్రధానకార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస్, దుర్గాసింగ్, మీస మహేష్, అంబీర్ కవిత, బొల్లంపెల్లి శ్యామ్, బండారి కర్ణాకర్, నోముల బిక్షపతి, రాజయ్య, నిమ్మల శ్రీనాథ్, అబ్బరబోయిన శ్రీనివాస్, ఎలబోయిన అజయ్, అబ్బరబోయిన శ్రీకాంత్, మామిడాల రామ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



**కోరుట్ల సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
పట్టణం లోని గౌతమ్ హై స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల కృష్ణుని వేష దారణలో ఉట్టి కొట్టారు. ఈ సందర్భంగ పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ గఫార్ మాట్లాడుతూ.... కుల మతాలకు, సాంప్రదాయాలకు అతీతంగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందని విద్యార్థులలో స్నేహ భావాన్ని పెంపోందిచడానికి పండుగలు ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఏ కిజర్, ఎంఏ అఫ్రోజ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ పనులను పరిశీలించిన : ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
పట్టణంలో వ్యవసాయ మార్కెట్ బీట్ బజార్ లో 2 ఎకరాల స్థలంలో రూ. 4.5 కోట్ల తో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ సముదాయంను అదనపు కలేక్టర్ దివాకర మరియు అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం బీట్ బజార్ నుండి గుట్ట రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రహదారిని పరిశీలించి రహదారి నిర్మాణానికి అంచనా వేయాలని, నిదులు మంజూరు చేస్తానని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ అనిల్, కౌన్సిలర్లు సమిండ్ల వాణి శ్రీనివాస్, రజియుద్దిన్, షకీల్ ,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,ఉప అధ్యక్షులు రాజ్ కుమార్, జంబర్తి శంకర్, టీవీ సత్యం, జిలాని, అంజయ్య, చిక్కుల భూమయ్య,రహమాన్,తదితరులు పాల్గొన్నారు.



ఐసిడిఎస్ భీమదేవరపల్లి ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్స్ కి సెప్టెంబర్ 1 నుండి 30 వరకు నిర్వహించాల్సిన పోషణ మాస ఉత్సవాల కార్యక్రమాలపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. పాల్గొన్న సిడిపిఓ స్వరూప, సూపర్వైజర్లు ఎల్.సుశీల, పి.అనితా దేవి, అంగన్వాడి టీచర్లు

# తానా అంతర్జాతీయ కవి సమ్మేళనానికి పున్నం చందర్ నాగమల్ల కు ఆహ్వానం



**హుజూరాబాద్ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ప్రపంచ సాహిత్య వేదిక సెప్టెంబర్ 9 వ తేదిన శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న "తెలంగాణ భాషా దినోత్సవం" సందర్భంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ కవి సమ్మేళనానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధనచేస్తున్న జంతు శాస్త్రము అధ్యాపకులు, హన్మకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం, మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన కవి, రచయిత పున్న%శీ% చందర్. నాగమల్ల ని ప్రత్యేక ఆహ్వానితులుగా తానా సంస్థ వారు ఆహ్వానించారు. తానా వారు నిర్వహిస్తున్న ఇంతటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో తనకు విశిష్టమైన స్థానాన్ని కల్పించినందుకు తానా అధ్యక్షులు నిరంజన్ శృంగ వరపు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర కి, సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలియజేశారు. పున్న%శీ% చందర్ 108 ఆటవెలది పద్యాలతో పున్న%శీ% శతకము, 200 వరకు వచన కవితలు, 300 వరకు నయా జమానా వంటి నాలుగు వరుసల మేలుకొలుపు పదాలు, ఆధునిక మహాభాగవతంలో కాళీయ మర్దనం పైన ఓ కథాంశం, బాలగేయాలు, శోభక్రుత్ నామ సంవత్సరంపై, వచన కవిత, తెలంగాణా దశాబ్ది ఉత్సవాలలో హరితాహారం గురించి, 400 వరకు కైతికాలు, ఉదయసాహితీ కరీంనగర్ డాక్టర్ .వైరాగ్యం ప్రభాకర్ సంపాదకీయంలో 20 వరకు వివిధ అంశాలలో వచన కవితలు ఎస్.వి. ఫౌండేషన్ తెలుగు వెలుగు సాహిత్య వేదిక వారి నిర్వహణలో ఉగాది పైన వచన కవిత...ఇలా సమకాలీన అంశాల పైన పలు వచన కవితలు రాశారు. ప్రస్తుతం వాట్సప్ లో ఆటు - పోటు ద్వారా రెండు వరుసల ప్రక్రియను కొనసాగిస్తున్నారు. అంతర్జాలంలో తానా నిర్వహిస్తున్న ఈ భాషా దినోత్సవం కార్యక్రమం యప్ టీవీ ద్వారా అనేక యూరప్ దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అవటమే కాకుండా, తానా అధికారిక యూట్యూబ్ ఫేస్బుక్ చానల్స్ లో, ఈటీవీ భారత్ వంటి దాదాపు పది యూట్యూబ్ ఛానల్ లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. పున్న%శీ% చందర్ నాగమల్ల కు అంతర్జాతీయ గుర్తింపు రావడం పట్ల పలువురు పెద్దలు, కవి పండితులు ,చిన్ననాటి స్నేహితులు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నిర్మల, తోటి సహచర అధ్యాపకులు, బంధువులు, తనభార్య రూపశ్రీ, తన ఇద్దరు అమ్మాయిలు వైష్ణవి, వాణిశ్రీ, తమ్ముడు శ్రీనివాస్, చెల్లెలు, బావ మరియు గ్రామ ప్రజలుహర్షం వ్యక్తం చేశారు.

## ఎవరిని ఉద్ధరించారని ఆత్మీయ సమ్మేళనాలు



**గొల్లపల్లి సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
తొమ్మిదిన్నరేళ్ల పాలనలో బిఆరెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం అయిందని వాటిని కప్పిపుచ్చుకోవడానికే దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని వృధా చేసి ప్రభుత్వ అధికారులతో ఎన్నికల ప్రచారం అధికారికంగా నిర్వహించారని, ఇప్పుడు ప్రజా ఆశీర్వాదల పేరిట మల్లి తెలంగాణా ప్రజలను మోసం చేయడానికి బయలు దేరారని బీజేపీ ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యమ్ విమర్శించారు. గొల్లపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్ట మహేష్ తో కలిసి విలేఖరుల తో మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో రైతు సంబురాలు చెరువుల పండుగ నీళ్ల పండుగ అంటూ ప్రజలను మభ్యపెట్టారు తప్ప ఎవరికీ ఏమి ఓరుగలేదన్నారు. రైతు సంబురాలు జరపినప్పుడు రైతులు అకాల వర్షాల వల్ల నష్టపోతే ఇంతవరకు నయాపైసా నష్టపరిహారం అందించలేదన్నారు. తరుగు తాలు అధిక తూకం పేరిట రైతులను దోచుకుంటుంటే ఒక్క బి ఆర్ ఎస్ నాయకుడు గాని మంత్రి గాని ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేవలం బిఆరెస్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసుకొని ఉకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి చప్పట్లు కొట్టించుకొని దుప్పట్లు కప్పించుకోవడం తప్ప చేసిందేమి లేదని ఏద్దేవా చేశారు. ప్రభుత్వానికి నిజంగా దమ్ముంటే దళితబందు పేరిట దగాపడ్డ దళితులతో,ప్రకృతి వైపరిత్యాలతో నష్టపోయి, దళారుల చేతిలో మోసపోయిన రైతులతో, ఉద్యోగం రాక నిరుద్యోగ భృతికి ఆశపడి ఓటేసి మోసపోయిన నిరుద్యోగులతో, ప్రభుత్వ అలసత్వం వల్ల టిఎస్ పిఎస్సి లో పేపర్ లీకయి నష్టపోయిన ముప్పై మూడు లక్షల మంది జీవితాలు రోడ్డు పాలయిన నిరుద్యోగ యువతతో, జూన్ 2022 వరకు కొత్తగా 10 లక్షల ఫింఛన్లు మంజూరు చేస్తామని



కోరుట్ల సాయిరాం కాలనీ లోని భాష్యం హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల వేశాధారణతో ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చీటీ సత్యం రావు, ప్రిన్సిపాల్ చీటీ జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కృష్ణాష్టమి వేడుకలు



**సనత్ నగర్ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
భోలక్ పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. చిన్నారులు కృష్ణుడు, రాధా, గోపికల వేషాధారణాలతో ఆట, పాటలతో అందరిని అలరించారు. ఉట్టి కొడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ.... చిన్నప్పటి నుంచే పిల్లలకు మన సంస్కృతి, ఆచారాలు, సంస్కారం నేర్పడం గురువుల బాధ్యత అని అన్నారు. వేడుకల కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన శశిధర్ రెడ్డి



**సనత్ నగర్ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సనత్ నగర్ నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ లోని బ్రాహ్మణవాడి లైన్లు 2, 3, 4, 7 లు బాగా ముంపుకు గురి కావడంతో బుధవారం బీజేపీ సీనియర్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి స్థానిక నాయకులతో కలసి పర్యటించారు. ఈసందర్భంగా బస్తీ వాసులతో మాట్లాడుతూ..ధైర్యంగా ఉండాలని, పట్టించుకోని ప్రస్తుత బీఆర్ఎస్ సర్కార్ త్వరలో ఇంటికి వెళ్ళనుందని, బీజేపీ సర్కార్ అధికారంలోకి రానుందన్నారు. తాము శాశ్వత పరిష్కార చర్యలు చేపడతామని హామినిచ్చారు. గతంతో పోల్చుకుంటే ఈ ప్రాంతాల్లో ముంపు తీవ్రత ఏ మాత్రం తగ్గలేదన్నారు. కొన్ని చోట్ల రోడ్లు ఎత్తు పెంచుతూ వేయడంతో ఈ సారి వర్షాల నీటితో ముంపు బాగా పెరిగిందని స్థానికులు మర్రి దృష్టికి తీసుకెళ్ళారు. వరదనీరు సాఫీగా వెళ్ళేందుకు చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. నాలాల్లో వరద నీరు సామార్థ్యం దాటి ప్రవహిస్తే అప్పుడు వన్ సైడ్ వాల్వులు ఏర్పాటు చేయడం ద్వారా నీటిని నియంత్రించే వీలు ఉంటుందన్నారు. నాలా డీసిల్టింగ్ పనులు జరుగుతున్న సమయంలో తొలగించిన పూడికలను బయటకు తరలించకుండా రీటైనింగ్ గోడల వద్దకు చేర్చి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. దీనివలన పక్కన పెట్టిన పూడికలు తిరిగి నాలాల్లోకి చేరుతుండటంతో సమస్య మళ్ళీ మొదటికొస్తుందన్నారు. డీసిల్టంగ్ విషయంలో అధికారుల వైఫల్యం అడుగడుగునా కనిపిస్తోందన్నారు. మర్రి శశిధర్ రెడ్డి వెంట స్థానిక నాయకులు నందు, షేక్ గౌస్, అరుణ్, సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి ఉన్నారు.

## శ్రీ లోకమాత పోచమ్మ దేవాలయం వార్షికోత్సవ కరపత్రము, పోస్టర్ ఆవిష్కరణ



**జగిత్యాల సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ లోకమాత పోచమ్మ దేవాలయం 61వ వార్షికోత్సవము పురస్కరించుకొని బుధవారం ఆర్డిఓ నరసింహమూర్తి వార్షికోత్సవ కరపత్రము పోస్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి శేష వస్త్రంతో ఆలయ అధ్యక్షులు గాజుల రాజేందర్ ఆర్డీవోను సత్కరించారు. లోక కళ్యాణార్ధం నిర్వహించే ఈ కార్యక్రమం ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు కొనసాగును. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి రాజ్ మనోహర్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు గాజుల రాజేందర్, నాగమల్ల మనోహర్, రేపల్లె హరికృష్ణ, రాజగోపాల చారి, గంగాధర్, చంద్ర ప్రకాష్, రాఘవాచారి హరికృష్ణ , ఆలయ పూజారి అంగడి మఠం చరణ్ పాల్గొన్నారు .

## ఏకేవీఆర్ కళాశాలలో "గెట్ జాబ్ రెడీ" పుస్తకాల పంపిణీ



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
ముల్కనూర్ ఏకేవిఆర్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో "గెట్ రెడీ జాబ్" పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికేఎం ప్రొఫెసర్ వి.సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యతో ఉపాధి అవకాశాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వెంకట భాస్కర్, కళాశాల కరస్పాండెంట్ అలిగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రతాపరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రావడం లేదని వ్యక్తి ఆత్మహత్య

**తరిగొప్పుల సెప్టెంబరు 6 (ప్రజామంటలు):**
భార్య కాపురానికి రావడం లేదని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై డి నరేష్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ళ కనకయ్య (45), అతని భార్య కరుణకు గతంలో కుటుంబ కలహాల కారణంగా పది సంవత్సరాల క్రితం కరుణ వారి పుట్టింటికి వెళ్లిపోగా, అప్పటి నుంచి కనకయ్య కుమారుడు, కూతురు, తల్లి తో కలిసి అక్కరాజుపల్లి లో నివాసం ఉంటూ జీవనోపాధి నిమిత్తం హైదరాబాద్ కు వెళ్లి కూలి పని చేస్తూ అప్పుడప్పుడూ సొంతూరికి వచ్చే వాడు కాగా ఆదివారం అక్కరాజుపల్లి కి వచ్చిన మంచినీళ్ళ కనకయ్య మనోవేదనకు గురై తమ పాత ఇంట్లోని దులానికి విద్యుత్ వైర్ సహాయంతో ఊరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. కూతురు వైష్ణవి ఇచ్చిన పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రతి అడుగు, చేసే ప్రతి పని ప్రజా సంక్షేమం కోసమే



**జనగామ సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ నియోకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ పెట్టం, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ , యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని దాంట్లో మన సోషల్ మీడియా డిపార్ట్మెంట్ కీలకపాత్ర వహించి ప్రతి సమాచారాన్ని ప్రజలకు చేరవేసే విధంగా పాటుపడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు యువతకు మహిళలకు ఎస్ సి, ఎస్.టి ల డిక్లరేషన్ లు పథకాలు గడప గడపకు చేరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ లు నాంపెల్లి అశోక్ గని గౌడ్, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర కర్ణాకర్, జనగామ పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ బోలికొండ నర్సింహులు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, నర్మెట్ట మండల సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర రాజు గౌడ్ తరిగొప్పుల మండల సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్ యాదవ్ పాల్గొన్నారు.

## గిరిజన తాండాల అభివృద్ధి కోసం 9 కోట్ల 80 లక్షల నిధులు మంజూరు

**ధర్మపురి సెప్టెంబర్ 06 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో బాగంగా సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ గారి ప్రత్యేక చొరవతో గిరిజన అభివృద్ధి శాఖ జిఓ నంబర్ 243 ద్వారా గిరిజన తాండాల అభివృద్ధి కోసం 9 కోట్ల 80 లక్షల నిధులు మంజూరు చేస్తు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ . ఎగడపల్లి మండలం కీచురాటపల్లి గ్రామం నుండి నర్సింగాపూర్ తండా వరకు బీటి రోడ్డు నిర్మాణానికి 2 కోట్లు. పెగడపల్లి మండలం నుండి ఏడు మూటల పల్లె గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 2 కోట్లు. ధర్మపురి మండలం దోనూరు నుండి బోదెర నక్కల చెరువు గూడెం వరకు బిటి రోడ్ నిర్మాణానికి రెండు కోట్ల 25 లక్షలు. ధర్మపురి మండలం దోనూర్ నుండి దుబ్బల గూడెం వరకు బీటీ రోడ్ నిర్మాణానికి రెండు కోట్ల 20 లక్షలు. ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామం నుండి పెరుమాండ్ల గూడెం వరకు బీటీ రోడ్ నిర్మాణానికి 40 లక్షలు. పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామం నుండి లంబడి తండా వరకు 20 లక్షలు. ధర్మారం మండలం కొత్తూరు గ్రామం నుండి కొత్తూరు తండా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 20 లక్షలు, ధర్మారం మండలం బంజరు పల్లి నుండి చిన్నతాండ వరకు బీటీ రోడ్ నిర్మాణానికి 15 లక్షలు, నాయకంపల్లి గ్రామం నుండి నాయికంపల్లి తండా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 25 లక్షలు, కొత్తపల్లి గ్రామం నుండి నాయకం తండా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 15 లక్షలు.

# సర్కారు బడికి గ్రంథాలయ హంగు

అచ్చంపేట: విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం మన ఊరు – మనబడి పథకంలో ఎంపికైన పాఠశాలలకు గ్రంథాలయాలను మంజూరు చేసింది. మూడు రోజుల క్రితం ఎంపిక చేసిన పాఠశాలలకు పుస్తకాలు, చెక్క బీరువాలు, జంఖానాలు సరఫరా చేశారు. ఈ నెల 21న గ్రంథాలయాల నిర్వహణపై ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా స్థాయిలో శిక్షణ ఇచ్చారు. ఉమ్మడి పాలమూరు జిల్లా లోని 167 పాఠశాలలకు గ్రంథాలయాలను మంజూరు చేశారు. మొత్తం పుస్తకాలు 40,080 పాఠశాలలకు సమకూరడం విశేషం. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే చదవడంపై ఆసక్తిని పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. మొదటి విడతలో గ్రంథాలయాలు మంజూరైన ఒక్కో పాఠశాలకు 240 పుస్తకాలను అందజేశారు. జాతీయ పుస్తక ట్రస్ట్ ద్వారా 120, రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మరో 120 పుస్తకాలు సరఫరా చేశారు. ఇందులో 12 పెద్ద పుస్తకాలతో పాటు 7 గోడ పత్రికలను అందజేశారు. ఆరు రంగుల్లో ఉండే ఈ పుస్తకాలను భద్రపరిచేందుకు అరలు కలిగిన చెక్క బీరువాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు కథల పుస్తకాలు చదివి వాటిని అవగాహన చేసుకునేలా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోనున్నారు. చదివిన అంశాలను ఎంత వరకు ఆకలింపు చేసుకున్నారన్న విషయాన్ని పరిశీలిస్తారు. విద్యార్థులతో కథలు చెప్పించి వారు




వేదికలపై మాట్లాడేలా తీర్చిదిద్దుతారు. కథలో ముగింపు ఎలా ఉండనుందో ఊహించి చెప్పమని ప్రోత్సహించి వారిలోని సృజనాత్మకతను వెలికి తీస్తారు. కథలను చదివిన తరువాత నిర్వహించాల్సిన కృత్యాలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఎంపిక చేసుకున్న పుస్తకం, దాన్ని ఎంపిక చేసుకోవడానికి గల కారణాలను వివరించమంటారు. కథలోని నీతిని చెప్పమని విద్యార్థులను ప్రోత్సహిస్తారు. గ్రంథాలయాల నిర్వహణ, పుస్తకాల భద్రత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. ఆ తరువాత విద్యార్థులు వారికి నచ్చిన పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లి చదివి తిరిగి వాటిని సురక్షితంగా గ్రంథాలయాల్లో భద్రపరిచే వీలు కల్పించారు. ఇందుకోసం ఒక ఉపాధ్యాయుడికి గ్రంథాలయ నిర్వహణ బాధ్యతను అప్పగించారు.

### భగీరథ లైన్ల కోసం

# కాలనీవాసుల వినతులు



నాగర్‌కర్నూల్:కొత్తగా ఏర్పడిన కాలనీలకు మిషన్ భగీరథ లైన్లు ఏర్పాటు చేయలేదు. కాలువలు లేక మురుగు ఖాళీ స్థలాల్లో నిల్వగా మారుతుండగా కొన్ని చోట్ల రహదారులపైనే పారుతోంది. జిల్లాలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి పురపాలికలో కొత్త కాలనీలో ఏర్పడుతున్నాయి. వీటితో పాటు మండల కేంద్రాలు, పెద్ద గ్రామాల్లో కొత్త ఇళ్ల నిర్మాణాలు పెరిగాయి. ఆయా కాలనీలకు ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో వసతులు కరయ్యాయి. మిషన్ భగిరథ పైపు లైన్లు లేకపోవడంతో తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. బోర్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. వేసవి కాలంలో సమస్యలు అధికమయ్యే అవకాశం ఉంది. కొత్త కాలనీల్లో తాగునీరు, విద్యుత్తు, మురుగు కాలువలు, రహదారుల వంటి మౌలిక వసతులను కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. జిల్లా కేంద్రంలో 35 కిలోమీటర్ల పైపు లైన్లు అవసరం. నాగర్‌కర్నూల్ పురపాలిక పరిధిలో కొత్త కాలనీలు అధికంగా ఏర్పడుతున్నాయి. జిల్లా కేంద్రంగా మారిన తర్వాత ఇళ్ల నిర్మాణాలు అధికమయ్యాయి. పట్టణానికి సమీపంలో కొల్లాపూర్ చౌరస్తా వద్ద కొత్తగా పెద్ద కాలనీ ఏర్పడి జంక్షన్‌గా మారింది. అక్కడే కొత్త కలెక్టరేట్ నిర్మాణం, జిల్లా పోలీస్ కార్యాలయ సముదాయం తదితర ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటవడంతో ఆ కూడలి చుట్టుపక్కన ఇళ్లను అధికంగా నిర్మించుకుంటున్నారు. ఆయా ప్రాంతాల్లో మురుగు కాలువ వ్యవస్థ లేదు. మిషన్ భగీరథ లైను ఎక్కడా లేదు. కొత్తగా ఏర్పాటయ్యే కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో మహేంద్రనాథ్ చౌరస్తా ఉంది. చౌరస్తా చుట్టూ ఇళ్ల నిర్మాణాలు చేసుకుంటున్నారు. మురుగు కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాగర్‌కర్నూల్ పట్టణలోని బీసీ వెనకభాగంలో ఏర్పడిన కాలనీ, డిపో సమీపంలో, శ్రీపురం రోడ్డు, నాగనూల్ రోడ్డులో ఏర్పడిన కాలనీలకు పైపు లైన్లు లేవు. కొత్తగా 30 కిలోమీటర్లు భగీరథ పైపు లైన్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. నాగర్‌కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామంలోనే కొత్తగా నిర్మించుకున్న వంద ఇళ్లకు భగీరథ నీటి సరఫరా లేదు ఇందు కు కారణమని అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. కల్వకుర్తి పురపాలిక పరిధిలో విస్తృతంగా కాలనీలు ఏర్పడుతున్నాయి. హైదరాబాద్‌కు దగ్గరగా ఉండటంతో కొత్త ఇళ్ల నిర్మాణాలు అధికంగానే ఉన్నాయి. కొన్ని కాలనీల్లో వసతులు కల్పించి ఇళ్లను నిర్మిస్తున్నా.. ఇప్పటికీ భగీరథ లైన్లు ఏర్పాటు చేయలేదు. హైదరాబాద్ రోడ్డులోని కొట్ర శివారులో ఉన్న కాలనీలు, జేపి నగర్‌కు వెళ్లే దారిలో ఉన్న కాలనీలు భగీరథ పైపు లైన్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. అచ్చంపేట పట్టణంలో సాయినగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లోనూ భగీరథ పైపులైన్లకు ఎదురుచూపులు తప్పడం లేదు.

# బడులకు తప్పనున్న విద్యుత్తు బిల్లుల భారం

జనగామ :జిల్లాలోని 23 పాఠశాలలకు సౌర విద్యుత్తు సదుపాయం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతానికి పది బడుల్లో అమర్చనున్నారు. నెట్ మీటర్లు అమర్చడమే తరువాయి అని రెడ్కో అధికారులు చెబుతున్నారు. ప్రతి పాఠశాలలో రెండు కిలోవాట్స్ విద్యుత్తు అందించే సౌర విద్యుత్తు ఉత్పత్తి పరికరాలను అమరిస్తే.. పాఠశాల అవసరాలకు పోగా మిగతా విద్యుత్తును గ్రిడ్‌కు అమ్ముకోవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.నిత్యం మధ్యాహ్న భోజనం, ఏడాదికో సారి రెండు జతల దుస్తులు, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ వివరాలు నెలవారీగా సమర్పించే వివిధ రకాల సమాచారాన్ని ప్రధానోపాధ్యాయులు తమ చరవాణి ద్వారా లేదా పాఠశాలల్లోని కంప్యూటర్ల ద్వారా ఉన్నతాధికారులకు అందిస్తున్నారు. డిజిటల్ తరగతుల నిర్వహణతో కూ డా విద్యుత్తు వినియోగం పెరిగి నెలకు కనీసం రూ.2,000 విద్యుత్తు బిల్లు చెల్లించాల్సి వస్తోందని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు. ఈ బిల్లులను ప్రభుత్వమే భరిస్తే లేదా రద్దు చేస్తే.. మిగులు సొమ్మును పాఠశాలలో భౌతిక వసతుల కల్పనకు వెచ్చిస్తామని చాలా కాలం నుంచి ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. విద్యుత్తు బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు.. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన ఉన్నతపాఠశాలల్లో సౌర విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. జిల్లాలోని 23 ఉన్నతపాఠశాలల్లో వీటిని అమర్చాలని రెడ్కోకు సూచించింది. ఒకే సారి అన్ని బడుల్లో అమర్చడం సాధ్యం కాదని.. ఈ సంవత్సరం 33 శాతం బడుల్లో అమర్చడానికి రెడ్కో ముందుకొచ్చింది. ఇందులో భాగంగా పది పాఠశాలల్లో వీటి అమరిక పూర్తయింది. ఎంపిక చేసిన



పాఠశాలల్లో రెండు కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే సౌర పరికరాలను అమర్చారు. పాఠశాల అవసరాలకు రోజుకు రెండు యూనిట్ల విద్యుత్తు వాడుకున్నా మిగులు విద్యుత్తును గ్రిడ్‌కు అమ్ముకోవచ్చు. ఇది పాఠశాలలకు ఆర్థిక ప్రయోజనం. ఎలాంటి విద్యుత్తు బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇందుకయ్యే రూ.లక్షను ప్రభుత్వం అందిస్తుంది. నెట్ మీటర్లు అమర్చాల్సిన బడులివి.. శివునిపల్లి, మల్కాపూర్, ఖిలాషాపూర్, ధర్మకంచ, పాలకుర్తి, ఇప్పగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలు, జనగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సౌర ఫలకాల అమరిక పూర్తయి నెట్ మీటర్ల బిగింపునకు సిద్ధంగా ఉన్నాయి. మరో రెండు పాఠశాలల్లో పనులు పురోభివృద్ధిలో ఉన్నాయి. సౌర విద్యుత్తు సేవల వినియోగంతో ఆరోగ్యకరమైన విద్యుత్తు అందుతుంది. పాఠశాల అవసరాలకు వాడుకోగా మిగిలిన విద్యుత్తును గ్రిడ్‌కు అమ్ముకోవచ్చు. ప్రతి పాఠశాలకు నెలకు కనీసం రెండు వేల రూపాయలు ఆదా అవుతాయి. విద్యుత్తు అవసరాల డిమాండును బట్టి ఉచితంగా సౌర సేవలను వినియోగించుకోవచ్చు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మిగతా పాఠశాలల్లో ప్లాంట్లను బిగిస్తాం.

# మహిళలకు వడ్డీ లేని రుణాలు



మహబూబాబాద్,మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యుల నాలుగేళ్ల నిరీక్షణ ఫలించింది. స్వయం సహాయక సంఘాల్లోని మహిళా సభ్యులకు వడ్డీలేని రుణాలు (వీఎల్ఆర్) అందిస్తామన్న ప్రభుత్వం హామీ నెరవేర్చింది. పురపాలక సంఘాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, గ్రామీణ ప్రాంతాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను క్రమం తప్ప కుండా చెల్లించిన వారికి ప్రభుత్వం వడ్డీ రాయితీ ప్రకటించింది. ఆయా సంఘాలకు తామే వడ్డీని చెల్లిస్తామన్న ప్రభుత్వం నాలుగేళ్ల నుంచి వడ్డీని చెల్లించకపోవడంతో సభ్యులు వారు తీసుకున్న రుణాల కిస్తీలతో పాటు వడ్డీని చెల్లిస్తూ వచ్చారు. 2018–19 ఆర్థిక సంవత్సరం వరకు కొన్ని సంఘాలకు గతంలో ప్రభుత్వం చెల్లించింది.

మిగిలిన వారికి కూడా వడ్డీ రాయితీని ఇవ్వాలంటూ వచ్చిన ప్రతిపాదనలతో ప్రభుత్వం ఇటీవల జిల్లాలోని 25,733 సంఘాలకు 2018–19, 20 19–20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 19.92 కోట్లు వడ్డీ రా యితీని విడుదల చేసింది. దీంతో మహిళా సభ్యుల్లో ఆనందం వ్యక్తమ వుతోంది. ఇప్పటి వరకు 90 శాతం మహిళా సంఘాల ఖాతాల్లో వడ్డీ రాయితీ జమ కావడంతో నేటి వరకు వారు బ్యాంకులకు చెల్లించిన వడ్డీ తిరిగి లభించడం మహిళలకు ఊరటనిస్తోంది.

# పట్టణాల్లో పత్తాలేని నిరాశ్రయ కేంద్రాలు!

మహబూబ్‌నగర్ : పాలమూరు జిల్లాల్లో ఎండలు మండిపోతున్నాయి. ప్రతి రోజు సగటున 37 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్ నుంచి మరింత పెరిగే అవకాశాలున్నాయి. మండుటెండలకు ఉమ్మడి జిల్లాలోని పట్టణాల్లో ఉంటున్న నిరాశ్రయులకు నీడ కరవుతోంది. వీరంతా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఫుట్‌పాత్లు, రోడ్డు పక్కనే ఆశ్రయం పొందుతున్నారు. నానాటికీ ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో నిరాశ్రయులు వడదెబ్బ బారిన పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇందులో ఎక్కువగా వృద్ధులే ఉంటున్నారు. మహబూబ్‌నగర్ మినహా మిగతా పురపాలికల్లో ఎక్కడా నిరాశ్రయ కేంద్రాలు లేవు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిరాశ్రయుల కేంద్రం ఉంది. అదీ నామమాత్రంగానే పని చేస్తోంది. ఏటా వేసవిలో ఎండలకు తాళలేక అనాథలు మృతి చెందిన ఘటనలు పాలమూరు జిల్లాల్లో అనేకం ఉన్నాయి. మెప్మా ఆధ్వర్యంలో పురపాలికల్లో నిరాశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఉమ్మడి జిల్లాలో 19 పురపాలికలున్నాయి. మహబూబ్‌నగర్ మినహా మిగతా పురపాలికల్లో కనీసం వీరి కోసం తాత్కాలిక ఏర్పాట్లు కూడా లేకపోవడంతో ఎండలకు తాళలేక అవస్థలు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తిండి కూడా దొరకక్క వడదెబ్బతో సొమ్మసిల్లి పడిపోతున్నారు. పట్టణాల్లోని సామాజిక భవనాల్లో వీరికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి భోజనం, వసతి కల్పించాల్సి ఉంది. అనాథల కోసం ప్రతి పట్టణంలో షెల్టరు మేనేజ్‌మెంటు, కార్యనిర్వాహక కమిటీలను ఏర్పాటు చేయాలి. ఈ కమిటీల్లో పురపాలిక కమిషనర్, మెప్మా, పోలీసు, ట్రాఫిక్ అధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ మూడు నెలలకోసారి తప్పని సరిగా సమావేశం కావాలి. అనాథ లకు కావాల్సిన సదుపాయాలపై చర్చించాలి. అవి ఏ విధంగా సమకూర్చుకోవాలో నిర్ణయం తీసుకోవాలి. షెల్టరు మేనేజ్‌మెంటు కమిటీలో షెల్టరు మేనేజరు, ఆ వార్డు కౌన్సిలర్, నిరాశ్రయుల నుంచి ముగ్గురుకు



చోటు కల్పించాలి. వారికి కావాల్సిన వసతులు, ఇబ్బందులపై చర్చించాలి. ప్రతి కేంద్రంలో భోజన వసతితోపాటు మంచినీళ్లు, బాత్రూం, ఫ్యాన్లు, టీవీ అందుబాటులో ఉండేలా ఈ కమిటీ చూడాలి. మహబూబ్‌నగర్‌లో కేంద్రం ఉన్నప్పటికీ ఈ కమిటీలు నామమాత్రంగానే మారాయి. ప్రభుత్వం పురపాలికల్లో నిరాశ్రయుల కేంద్రాలు ఏర్పాటు చేయాలని గతంలోనే నిర్ణయిం చింది. అందుకోసం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మహబూబ్‌నగర్ మినహా మిగతా జిల్లా కేంద్రాలైన గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేటల్లోనూ వీటి ఏర్పాటు ఇప్పటికీ చేయలేదు. జడ్చర్ల, కల్వకుర్తి, అచ్చంపేట పురపాలికల్లోనూ అనాథలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. మహబూబ్‌నగర్‌లో నిరాశ్రయులు ఎక్కువగా ఉన్నట్లు గతంలో మెప్మా అధికారులు గుర్తించారు. ఈ పట్టణంలో వంద మందికిపైగా జడ్చర్ల రైల్వేస్టేషన్ సమీపంలోనూ పదుల సంఖ్యలో నిరాశ్రయులు నివసిస్తున్నారు. గద్వాల రైల్వే స్టేషన్ సమీపంలో సుమారు 20 మందికిపైగా అనాథలు ఆశ్రయం పొందుతున్నారు. వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేట, కల్వకుర్తిల్లో రైల్వే స్టేషన్లు లేకపోవడంతో బస్టాండ్లు, రోడ్లపైనే నిరాశ్రయులు ఉంటున్నారు.

# పంట కాల్వలు.. ఏవీ ఆనవాళ్లు!

నారాయణపేట:కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అదనపు ఆయకట్టు కాల్వల ఆనవాళ్లు కనిపించడం లేదు. వీటిని నిర్మించి నాలుగేళ్లు అయినా నిర్వహణ లేకపోవడంతో కంపచెట్లు పెరిగి కాల్వల ఉనికే లేకుండా పోతోంది. దీంతో సాగునీరు అందక రైతులు పంటలను కాపాడుకోవడానికి నానా అవస్థ పడుతున్నారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పాత ఆయకట్టు 12 వేల ఎకరాలు ఉంది. అందులో మూడు వేల ఎకరాలు ఎడమ కాల్వ కింద దేవరకద్ర మండలం పరిధిలో ఉండగా.. మిగిలిన తొమ్మిది వేల ఎకరాలు ధన్వాడ, మరికల్, చిన్నచింతకుంట మండలాల పరిధిలో ఉంది. జూరాల వెనుక జలాలను తరలించి ఆయక ట్టును 50వేల ఎకరాలకు పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా అప్రోచ్ కెనాల్‌కు అనుసంధానం చేస్తూ అదనపు ఆయకట్టు సాగుకు కాల్వలు నిర్మించింది. మరికల్ నుంచి మాద్వార్, అప్పంపల్లి, మందిపల్లి తండా, మందిపల్లి, కంసాన్‌పల్లి, ఏమ్నోన్‌పల్లి, ఎలిగేండ్ల మీదుగా నర్వ మండలంలోని కన్మనూర్ తదితర గ్రామాలకు సాగునీరు అందించేందుకు వీటిని ఏర్పాటు చేశారు. నిర్మించిన తర్వాత ఎలాంటి నిర్వహణ చర్యలు లేకపోవడంతో ప్రస్తుతం అదనపు ఆయకట్టు కాల్వల్ని ముళ్లకంపచెట్లు కమ్ముకున్నాయి. కాల్వ లోపల పెద్ద పెద్ద చెట్లు పెరిగాయి. పిచ్చి మొక్కలు, గడ్డి తదితరాల ఎదుగుదలకు అదుపే లేకుండా పోయింది. వరద జలాలను తరలిస్తున్న సమయాన కాల్వలకు



నీటిని విడుదల చేస్తున్నా.. కంపచెట్లు పెరగడంతో నీళ్లు ముందుకు పారడం లేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కాల్వల నిర్వహణ చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం వేసవిలో కాల్వల్లోని చెట్లు తొలగించి, పూడికతీత పనులు చేట్టాలని అంటున్నారు. దీంతో పాటు అప్రోచ్ కెనాల్ సైతం పలు చోట్ల దెబ్బతిందని, మరమ్మతు చేపట్టాలని కోరుతున్నారు. పరిశీలనలో ఉంది..: కాల్వల మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపించాం. అది పరిశీలనలో ఉంది. నిధులు మంజూరైతే పనులు చేపడతాం. ఉపాధి హామీ పథకంలో అయితే ఆయా గ్రామాలకు చెందిన రైతులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.

# పారిశుద్ధ్యం మెరుగు పడేనా!



ధర్మపురి:ధర్మపురి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య సేవలు కొంత మెరుగైనా సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పురపాలికలో మొత్తం 15 వార్డులకు ఏడు చెత్తసేకరణ వాహనాలు మాత్రమే ఉన్నాయి. ప్రతిరోజు రెండు వార్డులకు ఒక వాహనం చొప్పున కేటాయిస్తున్నారు. దీంతో కార్మికులకు ఒత్తిడి పెరుగుతోంది. ప్రస్తుతం ఉన్న ఏడు వాహనాలకు అదనంగా మరో ఎనిమిది వాహనాలను కొనుగోలు చేయాలని స్థానికులు కోరుతున్నారు. మున్సిపాలిటీలో 40 మంది కార్మికులు ఉండగా, పెరిగిన పట్టణ పరిధి దృష్ట్యా మరో 40 మంది కార్మికులనూ తనంగా తీసుకోవాల్సిన పరిస్థితులున్నాయి. నదీ తీరంలో పారిశుద్ధ్యానికి ప్రతిరోజు ఒక ట్రాక్టర్‌తో పాటు పూర్తి స్థాయిలో నలుగురు కార్మికులు పని చేస్తున్నారు. స్థానికంగా పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు వీరు సరిపోవడం లేదు. వేసవి దృష్ట్యా నీటి మట్టం తగ్గుతోంది. దీంతో బురద పేరుకుంటుంది. ఈ నేపథ్యంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పను లు చేపట్టాల్సిన ఉంది. పది మంది కార్మికులు ఉంటే పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య పనులు చేపట్టే వీలుంటుంది. ఉత్సవాల సమయంలో మాత్రమే ప్రత్యేకంగా అదనంగా కార్మికులను నియమిస్తున్నారు. డంపింగ్‌యార్డును ఏర్పాటు చేయకపోవడంతో దూరంలో సేకరించిన చెత్తను బ్రాహ్మణసంఘం భవనం పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో పడేస్తున్నారు. ప్రత్యేకంగా డంపింగ్‌యార్డును ఏర్పాటు చేసి ఇబ్బందులు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. ధర్మపురి గోదావరి నదీ తీరంలో పారిశుద్ధ్యాన్ని మరింతగా మెరుగు పరచాలి. ప్రస్తుతం చాలాచోట్ల అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ప్రతిరోజు శుభ్రం చేసేందుకు అదనంగా కార్మికులను నియమించాలి. ప్రత్యేక వాహనాలను ఇక్కడ నిలిపేలా చర్యలు తీసుకోవాలి. నదీ తీరంలో ఇష్టారీతిగా చెత్తను వేయకుండా బోర్డులను ఏర్పాటు చేయాలి. పెంచేలా ప్రతిపాదిస్తాం. ప్రతీరోజు వేకువ జామునుంచే పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. గోదావరి తీరం, దేవస్థానం, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. నదీతీరంలో ఇప్పటికే పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేపడుతు న్నాం. డంపింగ్‌యార్డు ఏర్పాటుకు స్థల సేకరణకు కృషి చేస్తున్నాం. పురపా లక కౌన్సిల్‌లో ఈవిషయమై చర్చించి వాహనాలను కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడతాం.

# ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడివారైనా ప్లాట్లు కొనుక్కోవచ్చు.. సీఆర్‌డీఏ కీలక ప్రకటన

మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) కీలక ప్రకటన చేసింది. మంగళగిరిలోని నవులూరు వద్ద మధ్యాదాయ వర్గాల కోసం వేసిన జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లేఅవుట్‌లో ప్లాట్ల కొనుగోలు కోసం మరోమారు ప్రకటన జారీ చేసింది.

ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్రంలో ఎక్కడి వారైనా ఈ ప్లాట్లు కొనుగోలు చేయొచ్చని ప్రకటించింది. లేఅవుట్ వేసి రెండేళ్లు గడుస్తున్నా స్పందన లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. జగనన్న లేఅవుట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు 10శాతం ప్లాట్లను, 20శాతం రాయితీని ఇస్తున్నట్లు సీఆర్‌డీఏ కమిషనర్ గతంలోనే తెలిపారు. అయితే, ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో ఎక్కడ పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి అయినా.. జగనన్న లేఅవుట్‌లో ప్లాట్‌ను కొనుగోలు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.




Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com